ప్రముఖ మాస పత్రిక
భారతి
చదవండి

ఉదయం **

విజయవాడ
సోమవారం
11-12-1978

ANDHRA PATRIKA
Regd. H/ VJ No 49

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

సంపుటం: 65
సంచిక: 246
పుటలు: 6
వెల: 50 పైసలు

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

పంట నూర్చి యంత్రము
తక్కువవ్యయంలో తక్కువఖర్చులో మీ అన్నిపంటలు వరి, జొన్న, గోధుమ, మొక్కజొన్న మొదలగునవి నూర్చవచ్చును. ఇదేగాక మరెన్నో ఆధునిక పరికరాలను తయారుచేయుచున్నాము. వివరాలకు ఫోన్: 51680, కర్టక్ ఇండస్ట్రీస్, లాల్‌దర్వాజా, హైదరాబాద్.

రాజకీయవేత్తలకు రాష్ట్రపతి సలహా

సిద్ధాంతాల కోసం పదవిని తృణంగా త్యజించిన రాజాజీ మార్గం అనుసరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 10 : నేటి రాజకీయ వేత్తలు ముఖ్యంగా అధికారములో ఉన్న వారు వ్యక్తిగత జీవనము, నైతికమూల్యాలు, పరిపాలనా విషయాలలో కీ. శే. సి. రాజగోపాలాచారి సంప్రదాయాలను అనుసరించాలని రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు విజ్ఞప్తి చేశారు.

భారతీయ విద్యాభవన్‌వారు ఏర్పాటు చేసిన రాజాజీ శతజయంతి సభలో విరోధాభిప్రాయాలు లేకుండా సూటిగా ప్రసంగిస్తూ రాష్ట్రపతి ప్రజాసేవారంగంలో తాము (రాష్ట్రపతి) పలువురు మిత్రులకన్న వయస్సుకు పిన్న వారయినప్పటికి రాజాజీ నుండి వారంతా నేర్చుకొనవలసి ఉందని, తమ ప్రవర్తనకు రాజాజీని ఆదర్శంగా పెట్టుకొనాలని ప్రబోధిస్తున్నానన్నారు.

అధికారంలో ఉన్నవారికి చురకలు వడ్డిస్తూ అతువుగా చేసిన తమ ప్రసంగంలో రాష్ట్రపతి "సూటిగా నిర్మొహమాటంగా మాట్లాడడం చిక్కులు కొనితెచ్చుకోవడమేనని నాకు తెలుసు. అయినా నాకు వచ్చే చిక్కులు మాత్రమేమున్నాయి? చేనొక సాధారణ రైతును. ఇతరులు రైతునాయకులయి ఉండవచ్చు నేను మాత్రం కేవలం రైతును నాకు పోయేదేమి ఉంది ?" అన్నారు.

రాజాజీ జీవితంలోని ఒక్క ఆదర్శాన్నయినా మనం అనుసరించేప్పుడు ఆయన గొప్ప నైతికవాది అని, మహత్తర రాజనీతిజ్ఞుడని శ్రద్ధాంజలి ఘటించి ప్రయోజనమేమిటి ? అన్నారు రాష్ట్రపతి.

రాజాజీ ఏ పదవిలోను రెండేండ్లకు మించి ఉండలేదు. తమ జీవితకాలంలో ఆయన ఎన్నో పదవుల నలంకరించారు. కాని ఎన్నడూ తమ ఆశయాదర్శాలను మాత్రం విడనాడలేదు. ఏ విషయం మీదనైనా తాము విభేధిస్తే పదవిని త్యజించి వేసేవారు అని శ్రీ సంజీవరెడ్డి వివరించారు.

నేటి రాజకీయవేత్తలకువలె రాజాజీ రాజీనామాలు చేస్తానని బెదిరించలేదు. నిమ్మళ్లంగా రాజీనామాచేసి ఇంటికి వెళ్లిపోయేవారు అన్నారు రాష్ట్రపతి.

ప్రస్తుత రాజకీయ పరిస్థితిలో కొందరు మంత్రులు రాజీనామా చేస్తామంటున్నారంటూ వస్తున్న వార్తలను గురించి ప్రస్తావిస్తూ రాష్ట్రపతి వారితో ఎవరూ రాజీనామా చేయరు. ఆ విషయం మీరేమిపట్టించుకోకండి. ప్రభుత్వం నుండి రాజీనామా చేయాలంటే చాలా సాహసం కావాలి వారెవరికీ ఆ సాహసంలేదు అన్నారు శ్రీ సంజీవరెడ్డి.

సూటిగానిర్మొహమాటంగామాట్లాడడంలో తమ అభిప్రాయం ఎవరికీ దురుద్దేశాలు అంట గట్టడం కాదన్నారు శ్రీ రెడ్డి.

క్రిందటి సెప్టెంబరు లో పుదుచ్చేరిలో మాట్లాడుతున్నప్పుడు తాము ఇంతన్ను ఎక్కువ ఆవేశానికి లోనయినానని, అందుకు కారణం అక్కడ ఎదురుగా రాజాజీ జ్యేష్ఠ కుమారుడు సభలో ఆసీనులయి ఉండడమే నన్నారు. శ్రీ సంజీవరెడ్డి.

రాజాజీ తన పుత్రులను, పుత్రికలను పారమార్థిక రంగానికి దూరంగా ఉంచాలని అందువల్లనే నేడు వారు భ్యాతిలో లేరు. రాజాజీ జీవితం మనందరికి ఆదర్శం. మన కుమారులను, కుమార్తెలను దూరంగా ఎక్కడో జీవింపజేద్దామని నేడు ప్రతిజ్ఞబూనాం. మనం మన బిడ్డల మీద ప్రేమిస్తాం. అయితే మన పౌర జీవనంలో వారికెలాంటి సంబంధం ఉండరాదు అన్నారు రాష్ట్రపతి. రాష్ట్రపతి భవనంలో కూడా రాజాజీ తమ ఇంట్లో ఉన్నంత నిరాడంబరంగా జీవించే వారు. హిందీ విషయంలో రాజాజీ అభిప్రాయాన్ని గురించి ప్రస్తావిస్తూ శ్రీ సంజీ వరెడ్డి— దక్షిణ భారతంలో హిందీ బాగా తెలిసిన వ్యక్తి బహుశా ఆయనే నేమో అన్నారు. ప్రతి దక్షిణాత్యుడు హిందీని అభ్యసించాలని రాజాజీ అభిలషించారు. అయితే హిందీ మాటాడనివారిపై అది రుద్దబడడానికి సంబంధించిన కోరిక ఎడ ఆయన అసంతృప్తి చెందారు అన్నారు శ్రీ సంజీవరెడ్డి.

భారత్ మహత్తర దేశం. అది సమైక్యంగా ఉన్నందున బహుముఖంగా పురోగమిస్తోంది. భారత దేశం సమైక్యంగా నిలవాలి. నీలికలకు దారి తీసే ఎలాంటి పని జరుగరాదు. విచ్ఛిన్నకర దోరణులకు వ్యతిరేకంగా మనం తీవ్రంగా పోరాడాలి. అయితే హిందీ మాట్లాడనివారిని నిరక్షరాస్యులుగా చూడవద్దని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. జాతి ప్రగతికి హిందీ అవసరం గనుక వారుకూడా హిందీని నేర్చుకొనాలనే కోరుతున్నారు అన్నారు శ్రీ సంజీవరెడ్డి.

కుల సమస్యలపై ఆందోళన పేరిట రైళ్లు దహనం చేయబడుతున్నందుకు రాష్ట్రపతి విచారం వ్యక్తం చేశారు. వెనుకబడ్డ కులాల ఎడ తమ అనుకూల భావనను రాష్ట్రపతి వ్యక్తం చేశారు.

న్యూఢిల్లీ, డిసెంబరు 10 : మానవ హక్కులను అమలు జరపడానికి ఒక యంత్రాంగం అవసరమని కేంద్ర విద్యాశాఖ మంత్రి డాక్టర్ పి. సి. సుందర్ నేడిక్కడ అన్నారు.



విజయవాడలో జరుగుతున్న రంజీట్రోఫీ క్రికెట్ పోటీని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ అబ్రహామ్ డిసెంబర్ 10వ తేదీన ప్రారంభించినప్పటి ఫొటో.

రాష్ట్రపతి భవనం ఒక జైలు: సంజీవరెడ్డి వ్యాఖ్య

న్యూఢిల్లీ, డిసెంబరు 10: "రాష్ట్రపతి భవన్‌లో యింకెన్నాళ్లు ఉండాలా అని రోజులు లెక్క పెట్టుకుంటున్నాను. రాష్ట్రపతిగా రాష్ట్రపతిభవన్‌లో వుండడం అంటే ఖైదులో వుండడంతప్ప మరేమీకాదు." అని రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడిక్కడ రాజాజీ శతజయంతి సభలో ప్రసంగిస్తూ వ్యాఖ్యానించారు.

"నా చుట్టూతా జరుగుతున్న పనులు ఒక్కొక్కసారివాకు బాధకలిగిస్తుంటాయి. జాతికి నేను జవాబుదారీ వహించాలికదా ?" అని కూడా ఆయన అన్నారు. రాష్ట్రపతి భవన్ చిత్రంలో తాను రాజాజీ, డాక్టర్ రాజేంద్రప్రసాద్ తదితర పూర్వీకుల సంప్రదాయాలను అనుసరించడానికి ప్రయత్నిస్తున్నామని ఆయన తెలిపారు.

శ్రీ సంజీవరెడ్డి ఎంతో ఆవేశంతో ప్రసంగించారు. రాజాజీ పరిపాలనాస్థైర్యం మంచి రాజకీయవాదులు పాటాలు నేర్చుకోవాలని ఆయన అన్నారు. ఆయన ఒత్తిడికి లోనవుతూ ఎన్నడూ పనిచేయలేదని, ఉచితమనిపించినట్టి ఉత్తర్వులు జారీచేసేవారని రాష్ట్రపతి అన్నారు.

పదవికోసం రాజాజీ ఎన్నడూ జగడమాడలేదని, అంతేగాక సిద్ధాంతాలను పణంగాపెట్టి పదవులకోసం దేబాలాడలేదని ఆయన పేర్కొన్నారు. అయితే ఎవరినైనా నిందలు వేయాలని తాము అనుకోవడంకేదనిఆయన చెప్పారు.

రాజాజీ తన పుత్రులను, పుత్రికలను పారమార్థిక రంగానికి దూరంగా ఉంచాలని అందువల్లనే నేడు వారు భ్యాతిలో లేరు. రాజాజీ జీవితం మనందరికి ఆదర్శం. మన కుమారులను, కుమార్తెలను దూరంగా ఎక్కడో జీవింపజేద్దామని నేడు ప్రతిజ్ఞబూనాం. మనం మన బిడ్డల మీద ప్రేమిస్తాం. అయితే మన పౌర జీవనంలో వారికెలాంటి సంబంధం ఉండరాదు అన్నారు రాష్ట్రపతి. రాష్ట్రపతి భవనంలో కూడా రాజాజీ తమ ఇంట్లో ఉన్నంత నిరాడంబరంగా జీవించే వారు. హిందీ విషయంలో రాజాజీ అభిప్రాయాన్ని గురించి ప్రస్తావిస్తూ శ్రీ సంజీ వరెడ్డి— దక్షిణ భారతంలో హిందీ బాగా తెలిసిన వ్యక్తి బహుశా ఆయనే నేమో అన్నారు. ప్రతి దక్షిణాత్యుడు హిందీని అభ్యసించాలని రాజాజీ అభిలషించారు. అయితే హిందీ మాటాడనివారిపై అది రుద్దబడడానికి సంబంధించిన కోరిక ఎడ ఆయన అసంతృప్తి చెందారు అన్నారు శ్రీ సంజీవరెడ్డి.

భారత్ మహత్తర దేశం. అది సమైక్యంగా ఉన్నందున బహుముఖంగా పురోగమిస్తోంది. భారత దేశం సమైక్యంగా నిలవాలి. నీలికలకు దారి తీసే ఎలాంటి పని జరుగరాదు. విచ్ఛిన్నకర దోరణులకు వ్యతిరేకంగా మనం తీవ్రంగా పోరాడాలి. అయితే హిందీ మాట్లాడనివారిని నిరక్షరాస్యులుగా చూడవద్దని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. జాతి ప్రగతికి హిందీ అవసరం గనుక వారుకూడా హిందీని నేర్చుకొనాలనే కోరుతున్నారు అన్నారు శ్రీ సంజీవరెడ్డి.

కుల సమస్యలపై ఆందోళన పేరిట రైళ్లు దహనం చేయబడుతున్నందుకు రాష్ట్రపతి విచారం వ్యక్తం చేశారు. వెనుకబడ్డ కులాల ఎడ తమ అనుకూల భావనను రాష్ట్రపతి వ్యక్తం చేశారు.

రంజీ క్రికెట్:

ఆంధ్ర 2 వికెట్లకు 106: 273 కి కేరళ ఆలౌట్

విజయవాడ, డిసెంబరు 10 : ఇక్కడ కేరళ ఆంధ్రజట్ల మధ్య జరుగుతున్న రంజీ ట్రాఫీ, క్రికెట్ మేచ్‌లో నేడు రెండవ రోజున ఆటముగిసే సమయానికి ఆంధ్ర జట్టు తన రెండవ ఇన్నింగ్స్‌లో 2 వికెట్ల నష్టానికి 106 పరుగులు చేసింది.

అంతకుముందు టి విరామసమయానికి కొద్దిసేపు ఉండగా కేరళజట్టు 273 పరుగులు చేసి, అంతా అవుటు అయి, తన మొదటి ఇన్నింగ్స్‌ను పూర్తి చేసింది

రవికుమార్ 60 పరుగులతోను, భాస్కర రామమూర్తి 21 పరుగులతోను ఆటలో నున్నారు.

ఆంధ్రజట్టు 144 నిముషాల్లో 100 పరుగులు చేయుగలిగింది. రవికుమార్ 8 బవుండరీలు కొట్టాడు. 84 నిముషాల్లో 50 పరుగులు చేయగలిగాడు. జి. వి. జి. రాజు 10 పరుగులకు, సి. హెచ్ శంకర్ 13 పరుగులకు అవుటు అయ్యారు

కేరళ జట్టులోని రామదాస్ 80, సత్యేంద్రన్ 47, జయదాస్ 41 పరుగులు చేశారు.

ఆంధ్రజట్టులోని బవుల్ చంద్రశేఖర్ బాగా బవుల్ చేసి అయిదు వికెట్లు పడగొట్టాడు. భాస్కర్ రామమూర్తి కూడా బాగా బవుల్ చేసి 2.4 వేర్ల బవులింగ్‌లో 16 పరుగులకు 2 వికెట్లను పడగొట్టాడు

నేడు రెండవ రోజు ఆట చాలా ఆసక్తికరంగా సాగింది కేరళ తన మొదటి ఇన్నింగ్స్ 319 నిముషాలు ఆడి 97.4 వేర్లలో 273 పరుగులు చేసి ఆలౌట్ అయింది. ఆంధ్ర కంటే కేరళ మొదటి ఇన్నింగ్స్‌లో 112 పరుగుల ఆధిక్యత సంపాదించింది.

ఆదివారం కావడం వల్ల నేడు ఎక్కువ మంది ఆట తిలకించడానికి వచ్చియున్నారు గవర్నర్ శ్రీ కె. సి. అబ్రహాం నేటి ఉదయం ఆరగంట సేపు ఆట రక్షించారు. రెండు జట్టులోని ఆటగాండ్రను గవర్నరుకు పరిచయం చేయడం జరిగింది.

విన్న ఆట మ.గిసే వేళకు 1 వికెట్ నష్టానికి 117 పరుగులు చేసిన కేరళ నేటి ఉదయం బ్యాటింగ్ ప్రారంభించినప్పుడు వికెట్ పార్టనర్‌షిప్‌లో రామదాస్, సత్యేంద్రన్‌లు ధాటిగా బ్యాటింగ్ సాగించారు వీరు తమ పార్టనర్‌షిప్‌లో 109 పరుగులు చేశారు. రామదాస్ మొత్తం 123 నిముషాలు ఆడాడు.అతడి 80 పరుగుల స్కోరులో 11 బవుండరీలు వున్నాయి. సత్యేంద్రన్ 89 నిముషాలు ఆడి 47 పరుగులు చేశాడు. అతడు నాలుగుబవుండరీలు కొట్టాడు.

లంచ్ విరామ సమయానికి కేరళ జట్టు 6 వికెట్ల నష్టానికి 185 పరుగులు చేసింది కేరళజట్టు మొదటి 150 పరుగులు చేయడానికి 161 నిముషాలు పట్టింది

నేటి ఉదయం చంద్రశేఖర్ బవులింగ్ ప్రేక్షకుల ప్రశంసలు చూరగొన్నది. లంచ్ వేళకు 3 వికెట్లు తీసుకున్న చంద్రశేఖర్ ఆ తర్వాత మరో రెండు వికెట్లు పడగొట్టాడు. చంద్రశేఖర్ ట్రెయ్ బవులింగ్- కేరళజట్టు ఎక్కువ స్కోరు చేయకుండా నిరోధించ గలిగినా, ఆంధ్రఫీల్డింగ్ లోపంవల్ల చాలా నష్టపోయింది వొవర్ త్రోలవల్ల ఎక్కువ పరుగులుయివ్వవలసి రావడం,చేతికందినదాలువదిలి పెట్టడంలో ఆంధ్రఫీల్డింగ్ ప్రేక్షకుల విమర్శలకు గురి అయింది చాలా తేలికగా పట్టుకొన గలిగిన ఒక క్యాచ్‌ను శంకర్ వదిలి వేయడం,మరో క్యాచ్‌ను పద్మ జారవిడిచడం చివరిదశలో కేరళ ఆటకొనసాగి స్కోరు పెరగడానికి కారకమయింది. అయితే ఆంధ్రజట్టులోని రవికుమార్ బాగా ఫీల్డింగ్ చేశాడు అతడు ఒక్కటి 3 క్యాచ్‌లు పట్టుకొని నిలదొక్కుకున్న కేరళ బ్యాట్స్‌మన్ వికెట్టు పడిపోవడానికి కారకుడయ్యాడు

కేరళ తన 200 పరుగులు 239 నిముషాలో సాధించింది . స్కోరు 224లో వుండగా 83.25 వోవరులు కొత్తబాల్ ప్రవేశపెట్టడం జరిగింది.

స్కోరు వివరాలు :

ఆంధ్ర మొదటిఇన్నింగ్సు 161 పరుగులకు ఆలౌట్.

కేరళ మొదటి ఇన్నింగ్స్ ఇబ్రహిం 5, సత్యేంద్ర 47, రామదాస్ 80, రమేష్ సంపత్ 21, సుశీల్‌హరిదాస్ 25, జయదాస్ 1, సోమన్ 2, శివదాస్ 42, ఎస్ రమేష్26, గాప్సన్ 13,రఘునాథ్ [నాటవుట్] 2 అదనపు పరుగులు 10 మొత్తం 273 పరుగులకు ఆలౌట్.

బవులింగ్ వివరాలు :

పద్మ 12—1—42—1, ఎం. జి. కుమార్ 7—1—28—0, చంద్ర శేఖర్ 42—17—55—5, రామకృష్ణ 7—0—34—0. రవికుమార్ 12—3—39 -1, జి వి ఎస్ ఎస్. రాజు 12—0—40—1, శంకర్ 3—1—9—0, భాస్కరరామమూర్తి 2.4—0—16—2.

రాజాజీ నిస్వార్థసేవ: మొరార్జీ, కృపలానీ ప్రభృతుల నివాళి

న్యూఢిల్లీ, డిసెంబరు 10 . రాజాజీ నిర్భయుడు, ఆయన జీవితాంతం నిస్వార్థంగా సేవ చేసి మహనీయుడు ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ నేడిక్కడ పేర్కొన్నారు

ఫిక్కీ సెంట్రల్ సెక్రెటేరియట్ సౌత్ బ్లాక్ వెనుక భాగంలో నెలకొల్పిన రాజాజీ విగ్రహావిష్కరణోత్సవం జరిగింది. ఈ ఉత్సవ సందర్భంలో ఏర్పాటు చేసిన సభకు శ్రీ దేశాయ్ అధ్యక్షత వహిస్తూ మహనీయులలో ఒక్కడు ఎదిగిన మహోన్నత వ్యక్తులలో రాజాజీ ఒకరు, ఆయన ప్రదర్శించిన ఆదర్శాలను నేటి మన జీవితంలో అనుసరించడం అవసరమని అన్నారు.

రాజాజీ విగ్రహాన్ని ఆచార్య వి. ఎ. కృపలానీ ఆవిష్కరించిన సందర్భంలో మాట్లాడుతూ రాజాజీ తమను చిరకాల మిత్రులని, అన్నదమ్ముని వలె మసలుకొన్నట్టి లని కొనియాడారు

అన్యాయాన్ని ఎలా ప్రతిఘటించాలో నేటి రాజకీయ నాయకులు రాజాజీ నుంచి నేర్చుకోవాలి విధాలుకు తావు లేని విధంగా ఈ ప్రతిఘటన ఉండాలని, హద్దు కాలంలో విరోధాలు ఉండేవి. కాని నేడు ప్రతిఘటన కలిగి ఉండేస్థానం ఏదయినా రక్షణ కాదు.

అధికారంలో ఉన్నా, లేకపోయినా రాజకీయ నాయకులు రాజాజీ అనుసరించిన మార్గం చేబట్టారి అని కృపలానీ ఉద్బోధించారు.

వృద్ధులు రిటైరు కావాలి యువతరం కోరుతోంది. వృద్ధులు బుద్ధిలేని వారని వారి స్థానం కాలు వృద్ధులు ఎదిగిపోతుంటే కావచ్చు. కాని వారు అనుభవజ్ఞులు. వృద్ధులు రాజకీయాల నుంచి రిటైరు కావాల్సిన వారు అభిప్రాయం కూడా. నేను కూడా రాజకీయాల నుంచి వైదొలగాను. 1977లో దేశానికి ప్రమాదం వాటిల్లినప్పుడు తిరిగి రాజకీయాలలో ప్రవేశించాను. నిజంగా ప్రమాదం ఉన్నందున నేను నిష్ప్రయోజనాలు కూడా వెళ్లవలసి వచ్చింది, అని కృపలానీ వివరించారు.

లోకసభ సభాపతి శ్రీ కె ఎస్ హెగ్డే మాట్లాడుతూ రాజాజీ బహుముఖ ప్రజ్ఞాధురీణుడని ఆయన గొప్ప రాజనీతిజ్ఞుడే గాక రచయిత కూడాని అన్నారు.

రాజాజీ సహచరులందరివారో శ్రీ హిరన్‌ముఖర్జీ, శ్రీ పి. కె దేవ్ ఉన్నారు.

రాజాజీ శతజయంతి సందర్భంగా దేశంలోని వివిధ ప్రాంతాలలో ఉత్సవాలు జరిగాయి.

మద్రాసులో జరిగిన సభలో మాజీ రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి మాట్లాడుతూ రుచిపాదరులకు రాజాజీ పేరుపెట్టడంతో, సరిపోదని లేదా విగ్రహాలు ప్రతిష్ఠించినంత మాత్రాన చాలదని, ప్రజాసామ్యాన్ని వ్యక్తీకరించిన పద్ధతిని చేయడంలో ఆయన చేపట్టిన మార్గాన్ని మనం అనుసరించాలని ఉద్బోధించారు.

భారత్-జాంబియా సంయుక్త ప్రకటన

దక్షిణాఫ్రికా విముక్తి ఉద్యమాలకు ప్రపంచరాజ్యాల మద్దతుకై విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెంబరు 10 : దక్షిణాఫ్రికాలో ఉత్పన్నమయిన వ్యవస్థాత్మక పరిస్థితిని గమనించి ఆందోళన చెందిన భారత, జాంబియాలు దక్షిణాఫ్రికాలోని విముక్తి ఉద్యమాలకు నైతిక, రాజకీయ మద్దతును, సాధ్య సంపద సహకారాన్ని అందజేయవలసిందిగా ప్రపంచ రాజ్యాలను కోరాయి.

జాంబియా ప్రధాని శ్రీ కెనియత్‌లిసులో 9 రోజులపాటు జరిపిన భారత పర్యటనానంతరం భారత ప్రధానితో కలసి చేసిన సంయుక్త ప్రకటనలో, దక్షిణాఫ్రికాలోని చట్ట వ్యతిరేక ప్రభుత్వాలపై ఐక్యరాజ్యసమితి ఆంక్షల ఎత్తివేత విస్తరించాలని కోరుతున్నామన్నారు. అవసరమైన పైచారిటీ జాత్యహంకార ప్రభుత్వాలు ఆ దేశాలపై సాగిస్తున్న దురుసు తనాన్ని ఐక్యరాజ్యసమితి రిజర్మాలను అమలు చేయడంలో వైఫల్యాన్ని గమనించి శ్రీమొరార్జీ, శ్రీ లిసులో ఈ పరిస్థితి అంతర్జాతీయశాంతి భద్రతలకు ప్రమాదకరమని హెచ్చరించారు.

ప్రకటనలో ఉభయదేశాలు అలీన ఉద్యమానికి, ఐక్యతను నిలిపిఉంచేందుకు కలిసికట్టుగా పని చేయడానికి, ప్రాథమిక సూత్రాలకు ఉద్యమ మవులికలక్ష్యాలకు బద్ధమై ఉన్నట్లు స్పష్టం చేశారు.

మొజాంబిక్‌లోని మాపుట్‌లో జనవరిలో జరుగనున్న అలీనరాజ్యాల సమన్వయ వ్యవస్థ యొక్క అసాధారణ సమావేశం విముక్తి ఉద్యమాలకు నిశ్చితమైన మద్దతును కొనసాగిస్తామని గ్యారంటీ చేయడానికి సరియైన సందర్భమని ఆ సంయుక్త ప్రకటనలో వక్కాణించబడింది.

దక్షిణాఫ్రికాలోని పరిస్థితిని ప్రపంచ రాజ్యాలు తమ అంతర్జాతీయ కర్తవ్యాన్ని నిర్వహించవలసిన అవశ్యకత ఆ ప్రకటనలో వక్కాణించబడింది.

టీస్టా నదీ జలాల పంపిణీకి భారత్-బంగ్లాసమిష్టి సంఘం

కలకత్తా, డిసెంబరు 10 : టీస్టానది నీటి పంపిణీపై ఒక ఒప్పందాన్ని రూపొందించేందుకు సమిష్టి సంఘాన్ని ఒకటి ఏర్పాటు చేయ్యాలని భారత్—బంగ్లాదేశ్ సమిష్టి నదీజలాల కమీషన్ నిర్ణయించింది టీస్టా నదిలో లభ్యం కాగల నీటిని, రెండు దేశాల నీటి అవసరాలను పరిశీలించి సంఘం ఈ ఒప్పందాన్ని రూపొందిస్తుంది.

డిసెంబరు 6వ ధాకాలో ప్రారంభమైన సమిష్టి నదీజలాల కమీషన్ 16వ సమావేశానంతరం జారీఅయిన సంయుక్త ప్రకటన ఈ విషయం పేర్కొన్నది.

భారత ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించిన కేంద్ర వ్యవసాయ, నీటిపారుదల శాఖమంత్రి శ్రీ ఎం ఎస్ బర్నాలా కలకత్తా మీదుగా ధాకా నుంచి ఢిల్లీకి తిరిగివెళ్లారు. కమీషన్‌కు ప్రస్తుతం అధ్యక్షుడుగా ఉన్న బంగ్లాదేశ్ విద్యుత్, నీటి వనరులమంత్రి శ్రీ టి ఎం అబ్దార్ సమావేశానికి అధ్యక్షత వహించారు

టీస్టానదీజలాల పంపిణీపై ఒప్పందాన్ని రూపొందించడానికి ఏర్పాటుయిన సంయుక్త సమిష్టి నదీజలాల కమీషన్ మళ్లీ వచ్చేనెలాఖరిలో ఢిల్లీలో జరుగనున్న సమావేశానికి ముందుగా పూర్తి చేయవలసిందిగా కోరినట్టు శ్రీ బర్నాలా పత్రికా విలేకరులకు చెప్పారు.

సమిష్టి నదీజలాల కమీషన్ [1] వేసవిలో గంగానదిలో నీటి పరిమాణం అధికంగా ఉండేట్లు చేయడం, [2] టీస్టానది, [3] ఎత్తిపట్టి నదులు అన్న మూడు ప్రధాన అంశాలపై చర్చలు జరిపింది

వేసవిలో గంగానదిలోనీటిపరిమాణం పెంచే పద్ధతులపై కొంత పరిశీలన జరిగిందని, వచ్చే సమావేశంలో ఈ విషయమై మరికొంత చర్చ జరుగుతుందని సంయుక్త ప్రకటన తెలిపింది.

బంగ్లాదేశ్ — అస్సాం, బంగ్లాదేశ్—త్రిపుర, బంగ్లాదేశ్—పశ్చిమబెంగాల్ సరిహద్దులలోని నదుల సమస్యలపై చర్చలు జరిగాయి. సమిష్టి తనిఖీ త్వరలో జరగాలని కమీషన్ అంగీకరించినట్లు, సంయుక్త ప్రకటనలో వివరించారు

రెండుదేశాల అధికారులు పాల్గొన్న కమీషన్ సహకార, స్నేహపూరిత వాతావరణంలో కొనసాగిందని కూడా సంయుక్త ప్రకటన తెల్పింది.

రాష్ట్రానికి వెనుకబడిన తరగతుల సహకార సంస్థ విజ్ఞప్తి

కాకినాడ, డిసెంబరు 10 : పెద్దమంది నీడలు బుణదుపాయాలు, విద్యార్థులు ఉపాధి వేతనములు పొందుటకు అనువుగా ఆర్థికముగా వెనుకబడినవారి వార్షిక ఆదాయముల పరిగణన పరిమితి గ్రామీణ ప్రాంతాలలో రు 1500ల నుండి రు. 2,000కి, పట్టణాలలో రు. 3,000కి పెంచవలసిందిగా ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార సంస్థ ప్రభుత్వాన్ని కోరినట్లుగా ఆ సంస్థ అధ్యక్షుడు, శాసన సభ్యుడు శ్రీ ముల్లాడి స్వామి ఈ రోజున వెల్లడించారు

వెనుకబడినవారుకి బదులుగా ఆర్థికంగా పేదవారిగా వారిని గుర్తించాలని కోరడం జరిగిందనిఅన్నారు ఎస్టేటు రైతుల ఆర్థిక సహాయ సంస్థ గ్రామ ప్రాంతాలలోని అగ్నికుల క్షత్రియులకు విస్తరించిన ఆర్థిక సహాయ కార్యక్రమములను కాకినాడ మండి యితర పట్టణాలలో కూడా విస్తరించాలని, పద్నాలుగో పట్టణాలలో మరి పదవలను వాయిదాల

(మిగతా 8 వ కాలంలో)

పెహరాన్ మధ్య ప్రాంతం ప్రదర్శకుల హస్తగతం

టెహరాన్, డిసెంబర్ 10 : అనేకలక్షల మంది ప్రదర్శకులు నేడు టెహరాన్ పశ్చిమ భాగాన్ని తమ ఆధీనంలోకి తెచ్చుకొన్నారు. షాకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, వారు బ్రహ్మాండమయిన పూరేగింపు జరిపారు.

షా రేజాఅపెహ్వా పిలవబడే విశాలమయిన రహదారిలో ప్రదర్శకులతో కొన్ని వందల మంది యితరులు కూడా చేతులు కలిపారు.

ఇరాన్‌షా, విదేశీయులు, సంపన్నులయిన ఇరానియన్లు నివసించే ఉత్తరటెహరాన్‌కు దారితీసే అన్ని ప్రధాన మార్గాలలోను పూరేగింపుదార్లను ముందుకు సాగనీయకుండా చేయడంకోసం సైన్యం టాంకులను మోహరింపజేసింది. రహదారుల కూడలులలో టాంకులు మోహరించాయి. వాటి వెనుక ట్రకులు నిండా సైనికులు ఉన్నారు.

మహిళల నాయకత్వాన 70 మంది ప్రదర్శకులు పూరేగింపులో చేరేందుకు వెళ్లడాన్ని రాయిటర్ విలేకరి చూశారు.

పూరేగింపులోని వారు పిడికిళ్లు బిగించి పూపుతూ షా రాజకీయ ప్రత్యర్థి అయిన ఆయాతుల్లాఖొమైనీల్లాబోధోమేనీకిజయకూలంగా నినాదాలు చేశారు. పూరేగింపులో మొత్తం10 లక్షల మంది చేరగలరని అనుకుంటున్నట్లు నిర్వాహకులు చెప్పారు. పదిలక్షలమంది అంటే టెహరాన్ జనాభాలో నాల్గవవంతు అన్నమాట.

అమెరికా సైనిక రవాణా విమానాల రాక

అమెరికా నిన్నరాత్రి టెహరాన్‌లో సైనిక రవాణా విమానాలను దింపింది. అల్లర్లను నివారించడానికి ఉపయోగించే సాధన సంపత్తిని టెహరాన్‌కు తీసుకొని రావడానికి, టెహరాన్ నుంచి అమెరికన్ కుటుంబాలను తరలించడానికి ఈ విమానాలు ఉద్దేశించబడినాయి.

షా ప్రాసాదంపేరు 9 సైనిక హెలికాప్టర్‌లు వెళ్లినట్లు అభిజ్ఞవర్గాలవారు చెప్పారు.

షా నిన్ననే టెహరాన్‌ను విడిచిపెట్టి వెళ్లిపోయారని వచ్చిన వార్తలను అధికార వర్గాలవారు ఖండించారు.

జర్నలిస్టులను హోటళ్లనుంచి బయటకు రానీయలేదు. నిన్నరాత్రి నగరంలో టాంకులు వెడుతున్నప్పుడు విన్పించింది.

వెస్టిండీస్‌కు వికెట్ నష్టం లేకుండా 84 పరుగులు

హైదరాబాద్, డిసెంబరు 10 : వెస్టిండీస్ దక్షిణమండలం జట్ల మధ్య ఇక్కడ జరుగుతున్న క్రికెట్ పోటీలో నేడు రెండవ రోజున ఆటముగిసేసమయానికి వెస్టిండీస్ జట్టు తన రెండవ ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టపోకుండా 84 పరుగులు చేసింది. విలియమ్స్ 44 పరుగులతోను, బచ్చానీ 37 పరుగులతోను ఆడుతున్నారు.

అంతకుముందు దక్షిణమండలం జట్టు 8 వికెట్ల నష్టానికి 283 పరుగులు చేసి డిక్లేర్ చేసింది. [భారత్‌రెడ్డి 9పరుగులతోను వెంకటరామన్ 5 పరుగులతోను అవుట్ కాకుండా ఉండిపోయారు.]

హక్కుల సంఘం వ్యవహారం

శ్రీమతి గాంధి దృఢవైఖరి: కాంగ్రెసు (ఐ) వర్గాల వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబర 10 . హక్కుల సంఘం నివేదికలోని అంశాలను పురస్కరించుకుని శ్రీమతి ఇందిరాగాంధి లోక్‌సభకు నివారం తెలపటంవాని, పశ్చాత్తాప పడటం కాని పుండదని కాంగ్రెసు [ఐ]వర్గాల వారు నేడిక్కడ తెలియజేసారు

హక్కుల సంఘం నివేదిక విషయంలో శ్రీమతి గాంధి, ఆమె సహచరులు తమ వాదాన్ని రూపొందించారు.

మారుతి కంపెనీ వ్యవహారంలో సంజయ్ గాంధి అక్రమపద్ధతులు చేపట్టినప్పుడు శ్రీమతి గాంధి ప్రధానిగా వుంటూ లోక్‌సభ కోరిన సమాచారాన్ని అందజేయకుండా అధికారులపై చర్య తీసుకున్నారని హక్కుల సంఘం వెల్లడించింది.

కాంగ్రెసు [ఐ] పార్లమెంటరీ పార్టీ సర్వసభ్య సమావేశం,పార్టీ కార్యవర్గ సమావేశం నేడు జరిగాయి.

ఈ సమావేశాలలో జరిగిన చర్చలను ఆధారం చేసుకుని శ్రీమతి గాంధి తన ప్రకటనను తయారు చేశారు.

బ్యాంకాక్ పోటీలపై రేడియో కామెంటరీ

న్యూఢిల్లీ, డిసెంబరు 10: బ్యాంకాక్‌లో జరుగుతున్న 8వ ఆసియా క్రీడలో భారత్—మలేసియాల మధ్య నేడు జరిగోకీ పోటీపై ఆకాశవాణి మధ్యాహ్నం 2.25 గంటలనుంచి ప్రత్యక్ష వ్యాఖ్యానాన్ని రికార్డు చేస్తుంది.

హిందీ, ఇంగ్లీషులలోఉండే ఈ కామెంటరీని ఢిల్లీ, 'ఏ' కేంద్రం నుంచి, అదనపు షార్ట్‌వేవ్ ఫ్రీక్వెన్సీలపైన వినవచ్చు.

6 వ కాలం తరువాయి

పద్దతిలో కొనుగోలు చేసుకునే పద్ధతిని ప్రవేశపెట్టాలని కూడా శ్రీ స్వామి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కాకినాడ తాలూకా

పోలీసు పోయినది

శ్రీ S ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా డివిజనల్ ఆఫీస్, విశాఖపట్నం.

పాలకొల్లు గ్రామ కాపురస్తులు అల్లాడి పుష్పయ్య గారి జీవితముపై మచిలీపట్నం డివిజనల్ ఆఫీసువారిచే జారీచేయబడిన పోలీసు నెంబరు 36665173 పోయినది. ఈ తేదీనుండి 30 రోజులలోపల ఎట్టి అప్లికేషనులు మాకు చేరవి యెడల దుర్వినియోగము ఎట్టా జారీచేయబడునని నోటీసు ఇవ్వడమైనది.

మచిలీపట్నం, 8.12.78 (సం.) కె. వి. వై. శాస్త్రి సీనియర్ డివిజనల్ మేనేజర్

ప్రకటన

రాంరాజ్ సైన్సాయిర్స్ బెనిఫిట్ సేవింగ్స్ స్కీము.

ధర్మవరం. 42వ డ్రా ఫలితములు

నం.	పేరు	అడ్రసు	బహుమతి
43	శ్రీ. ఎం. నాగేశ్వరి	ధర్మవరం	350
379	ఏ. చెన్నారెడ్డి	మల్లేనువల్లె.	350
386	శ్రీ వానని అయిల్ ట్రేడర్సు	అనంతపురం	350

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము అటవీ శాఖ

ప్రభుత్వ వ్యాపార విభాగము

(Re No,5881/78-STC(Mz) తేది: 18—11—78.

ఇందు మూలముగా సమస్త జనులకు తెలియ జేయునది ఏమనగా ప్రభుత్వమువారు 1979 సం. పు టిడి ఆకుల వేలములో కొనబోవు లేక ప్రోగుచేయబోవు టిడి ఆకులను కొనగోలు చేయుటకు గాను రెండు నోటీసు ముద్రణలో యున్నది.

వర్కిల్ కార్యాలయములలో మరియు డివిజను కార్యాలయములలో రెండు రు 16—12—1978 సాయంత్రము 6గం.ల వరకు స్వీకరించబడును. కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్, సెంట్ ట్రేడింగ్ వర్కిల్, హైదరాబాద్ కార్యాలయములో రెండు. 18—12—1978 సాయంత్రము 7గం. వరకు స్వీకరించబడును. స్వీకరించ బడిన రెండు 19—12—1978 ఉదయం 10 గం.ల నుండి ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ చీఫ్ కన్సర్వేటర్ హైదరాబాద్ కార్యాలయ అయములో తెరవబడును.

రెండు నోటీసులు మరియు రెండు ఫారములు ఈ వ్యాపార క్రమబద్ధీకరణ అయములో వున్న వర్కిల్ కార్యాలయములలో గాని లేక డివిజనల్ ఫారెస్టు కార్యాలయముల వద్ద నుండి గాని పొందవచ్చును.

ఎ రామకృష్ణ, అడిషనల్ చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ ఆంధ్రప్రదేశ్ హైదరాబాద్ — 500004.

DGIPR No. 1072/Advt/78

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీస్, యూనిట్ గూడ పోలీస్ లైన్సు, హైదరాబాద్—500045 I వ బెటాలియన్ నందు పోలీసు కానిస్టేబుల్స్‌గా నియామకానికై షెడ్యూలు కులాల అభ్యర్థుల నుండి పరిమితమైన ఎన్నిక.

ఈ క్రింది స్థలములకు ఎదురుగా చూపబడిన స్థలములయందు లూ క్రింది అర్హతలు గల షెడ్యూలు కులమునకు చెందిన అభ్యర్థుల పోలీసు కానిస్టేబుల్‌గా ఎన్నిక నిమిత్తం కోరబడుచున్నారు.

1. అదిలాబాద్ నందు 19—12—78 నాడు ఉ. 8—30 గం.లకు డిస్ట్రిక్ట్ పోలీసు ఆఫీసు, అదిలాబాద్ వద్ద.
2. కరీంనగర్‌నందు 20—12—78నాడు ఉ. 8—30 గం. లకు డిస్ట్రిక్టు పోలీసు ఆఫీసు, కరీంనగర్ వద్ద
3. హైదరాబాద్ నందు 23.12.78 నాడు ఉ. 8—30 గం.లకు ఏ. ఏ. ఎస్. పి. 1వ బెటాలియన్ యొక్క హెడ్ క్వార్టర్సు, యూనిట్ గూడ, హైదరాబాద్ వద్ద.
4. మెహబూబ్ నగర్ నందు 27.12.78వ తేదీ ఉ. 8—30 గం లకు డిస్ట్రిక్ట్ పోలీసు ఆఫీసు, మెహబూబ్‌నగర్.

అ) ప్రస్తుతపు విద్యాస్థాయినందు (అనగా ఎస్. ఎస్. సి. పథకంలో) 7వ తరగతి పరీక్ష ఉత్తీర్ణత పొంది యుండవలెను

ఆ) ఎత్తు : 167.5 సె. మీ లకు తగ్గకుండా వుండాలి.

ఇ) ఛాతి : 5 సె. మీ లకు తగ్గకుండా పెంచగలిగి వుండి, పూర్తిగా ఛాతి పెంచినదు 84 సె. మీ.లతగ్గకుండా వుండవలెను.

ఈ) వయస్సు : 18 నుండి 33 యేండ్ల మధ్య.

ఉ) మంచి ఆరోగ్యం గలిగివుండి, ఏవిధమైన శారీరక వైకల్యము లేకుండా వుండాలి.

ఊ) పోలీసుకానిస్టేబుల్‌గకు జీతం మరియు అలవెన్సులు రు. 180—9—270—10—350 మరియు అనుమరించు అలవెన్సులు వుండగలవు. అభ్యర్థులు పైన తెలిపిన స్థలములలో ఆయారోజుల యందు వారి స్వంత ఖర్చుల మీద ఒరిజినల్ టి. సి. మరియు రుజువు సర్టిఫికేటుతో పాటుగా మెమోరాండమ్, 1వ బెటాలియన్, ఏ. పి. ఎస్. పి. యూనిట్ గూడ, హైదరాబాద్ వారి సమక్షమునందు హాజరు కావలెను. ఎన్నిక కాబడిన అభ్యర్థుల పూర్వాపరములయొక్క తనిఖీ మరియు వైద్య పరీక్షలు పొందవలసి వుండును.

కె. వి. రెడ్డి, I వ బెటాలియన్, ఏ. పి. ఎస్. పి., హైదరాబాదు.

DGIPR No. 1077/Advt/78

ఏజంట్లు కావలెను

రబ్బరుస్టాంపు ఆర్డర్లు లుక్‌లేని పంపించుటకు ఏజంట్లు కావలెను. కమీషన్ 40%.

N. S. SUBRAMANIAN
38,South usman Road, T.Nagar
Madras 600017

కావలెను

మా బ్రాంచిలో పనిచేయుటకు 10వ తరగతి నుండి ఏ. ఏ., లకు పనిచేసి లేడీ టైప్‌రైటరు 30వ తేదీలోగా ధరకాస్తులు పంపవలయును.

Manager, J. S Convent,
Yerraguntla (P.O.)
Arlagadda (Tq). Kurnool (Dt.)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ఇరిగేషన్ & పవర్ డిపార్టుమెంట్

ఇరిగేషన్ సర్కిల్, గుంటూరు-4,

తేది 19.11.78, 20.11.78 ఆంధ్రపత్రికలో ప్రకటించిన టెండరు నోటీసు నెం. 13/78—79 లోని 3వ పనిమున కెడురుగా ధరావత్తు సొమ్మును రు. 90,000 లకు బదులు రు. 9000 లు గాను, బ్యాంకు గ్యారంటీ యివ్వవలసినసొమ్ము రు. 60000 లకు బదులు రు. 6000 లు గాను నవరించి చదువుకొనగలరు.

భారత ప్రభుత్వము

మిలిటరీ ఇంజినీరింగ్ సర్వీసెస్

విశాఖపట్నంలో న్యావల్ ఆర్మమెంట్ ఇన్స్పెక్టోరేట్ కొరకు శాశ్వత వసతి సౌకర్యం కల్పించుటకై రెండు ఫారములు జారీచేయుటకు తగిన తరగతికి చెందిన కాంట్రాక్టర్లనుండి దరఖాస్తులు ఇమ్మాండర్ వర్క్స్ ఇంజినీర్స్, విశాఖపట్నం—4 వారికే 20.12.78 వరకు కోరబడుచున్నవి.

అంచనా విలువ రు 5.51 లక్షలు. ఇతర వివరాలకు 13.12.78వ తేదీ ఇండియన్ టెండర్జర్నల్‌ను చూడవలెను.

DAVP 683 (1359)/78

పోయినది

యీ క్రింద కనపరచిన రికార్డు :

పై విలాసదారుడు పుంగనూరు నుండి మదనపల్లెకు బస్సులో వచ్చునప్పుడు పోయినది దొరికినవారు పై చిరునామాకు పంపించిన లేక ప్రత్యక్షముగా తీసుకొని వచ్చినవారికి రు. 100—00 [నూరురూపాయలు] పారితోషికము యివ్వబడును. రికార్డు చాలా ముఖ్యముగాన యీ ప్రకటన చేయబడినది.

1. 20.6.1954 విక్రయ దస్తావేజు. వ్రాయించుకున్నవారు:నూజళ్ల చిన్నయ్యశెట్టి వ్రాయించిచ్చినవారు:కానిపాకుకామయ్య [కొ] సదాశివ,ఆవారు,[2]సర్కారుకిస్తు రశీదులు 16, [3] చిన్న నోటుపుస్తకం.

నూజళ్ల చిన్నయ్యశెట్టి, క్లాతు మర్చెంటు, డోర్ నెం. 4—43 బజారు వీధి చౌడేపల్లిపోస్టు, పుంగనూరు తాలూకా చిత్తూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్

బాల సేవిక శిక్షణా సంస్థ

(ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిశు సంక్షేమ సంస్థచే నడుపబడుచున్నది)

హైదరాబాదు.

కావలెను

హైదరాబాదు, కర్నూలు మరియుఏలూరు లోని సంస్థలలో బాలసేవిక శిక్షణా కోర్సు అనగా, టీచర్స్ ట్రయినింగ్ (రాష్ట్రమరియు కేంద్ర ప్రభుత్వముచే గుర్తింపబడినది)పొందుటకై 17 నుండి 35 సం.ల మధ్య వయసు గల స్త్రీ అభ్యర్థినుల నుండి దరఖాస్తులు కోరబడు చున్నవి.

1. స్థలయిండు నెలకు రు. 75.
2. ఈ కోర్సు కాలపరిమితి: 11 నెలలు.
3. రెసిడెన్షియల్ కోర్సు.
4. బోధన మాధ్యమం: తెలుగు.

కనీస అర్హతలు: ఎస్. ఎస్. ఎల్. సి. మెట్రిక్యులేషన్, హెచ్. ఎస్. సి., ఎస్.ఎస్. సి. లేదా తత్సమానమైన పరీక్ష పాసై వుండవలెను.

స్వచ్ఛంద సంస్థలు రాష్ట్ర సోషియల్ వెల్ఫేర్ అడ్వైజరీబోర్డు, జిల్లా పరిషత్తులు, పంచాయతీ సమితులు, వైద్య, విద్యలకు చెందిన రాష్ట్ర శాఖలు, పంచాయతీరాజ్, సోషియల్ వెల్ఫేర్ సంస్థలచే నిర్వహింపబడు గుర్తింపబడిన మరియు ఎయిడెడ్ వెల్ఫేర్ సంస్థలచే ప్రతిపాదింపబడి, అభ్యర్థులు అర్హతపూర్తి అయిన వెంటనే ఉద్యోగమందు నియమింపగలవను హామీ యివ్వబడిన అభ్యర్థులకు ప్రాధాన్యత యివ్వబడును.

ఆసక్తిగల అభ్యర్థులు తెల్ల కాగితంపై అర్హతలు, బోధన యందు ఇదివరకు ఏమైనా అనుభవం వున్నయడల ఆ విషయం, పుట్టిన తేదీ, పూర్తి చిరునామా, మారుపేరు వగైరా వివరాలు తెలుపుచూ సర్టిఫికేట్ల కాపీలను జతపర్చి, జనరల్ సెక్రటరీ, ఏ. పి. స్టేట్ కౌన్సిల్ ఫర్ చైల్డ్ వెల్ఫేర్, హిమాయత్‌నగర్, రాజభవన్ రోడ్డు, హైదరాబాదు—500482 వారికి స్వంత చిరునామా వ్రాసిన కవరునకు 25 పైసల స్టాంపులు అంటించి జతపర్చి తేది 25—12—78 నాడు లేక అంతకుముందుగా చేరునట్లు పంపవలెను. సర్టిఫికేట్ల ట్రూకాపీలు, మరియు 25 పైసల స్టాంపులుగల కవరును జతపర్చకుండ పంపు దరఖాస్తులు పరిశీలింపబడవు.

జనరల్ సెక్రటరీ

దనలోపంవల్ల న్యాయం పొందలేని స్థితి పోరం

—ప్రధాని పక్కాణింపు

న్యూఢిల్లీ, డిసెంబరు 10: ధన హీనతవల్ల ఒక పౌరుడు తన అధికారాలకు భద్రత కలిగి లేని ఎరిస్థితి అత్యంత దురదృష్టకరమవుతుందని, అందువల్లనే న్యాయ విచారణలో అవసరమయిన వారికి న్యాయసహాయం అనే ఏర్పాటుకు చాలా ప్రాముఖ్యం ఉన్నదని ప్రధాని శ్రీ మొరార్జీ ఇచట జరుగుతున్న సదస్సుకు పంపిన సందేశంలో స్పష్టం చేశారు.

భారత న్యాయ సలహా సమితి వారు ఉచిత న్యాయ సహాయం అనే విషయంపై నిర్వహిస్తున్న రెండు రోజుల సదస్సులో ఆ సందేశం నిన్న చదువబడింది.

భారత ప్రధానన్యాయమూర్తి శ్రీ వైలి చంద్రచూడ్ అంతకుముందు సదస్సుకు ప్రారంభోత్సవం చేశారు.

రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి తమ సందేశంలో-ఈ సదస్సును ఏర్పాటు చేయడంలో సమితి వహించిన సామాజిక బాధ్యతను ప్రశంసించారు. సదస్సుకు మధ్యప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, కర్నాటక, గుజరాత్, తమిళనాడు, పశ్చిమబెంగాల్, గోవా రాష్ట్రాలకు చెందిన న్యాయశాఖాధ్యక్షులు వివిధ హైకోర్టుల న్యాయమూర్తులు, అడ్వొకేట్ జనరల్స్, కేంద్ర రాష్ట్ర న్యాయ శాఖల కార్యదర్శులు పెక్కుమంది న్యాయవాదులు హాజరయినారు.

ప్రధాన న్యాయమూర్తి తమ ప్రసంగంలో—అవసరమైన వారికి న్యాయ సహాయం ఏర్పాటు చేయడం ఎంత ముఖ్యమో కృత్రిమమైన వివాదాలను రక్షసాధింపు వివాదాలను నివారించడం కూడా అంతే ముఖ్య మన్నారు.

న్యాయసహాయ పథకంలో యోగ్యతాబద్ధంగా నిపుణుల సలహా అందివ్వడంలో కృత్రిమ వివాదాలు న్యాయస్థాన పరిధులలోకి రాకుండా చూడవలం చాలా ముఖ్యమైన విషయమని తమ అభిప్రాయ మన్నారు. ప్రధాన న్యాయమూర్తి సంపాయితి వ్యవస్థలలో ఎన్నిక సూత్రాన్ని ప్రవేశపెట్టడానికి ప్రధాన న్యాయమూర్తి వ్యతిరేకత వ్యక్తం చేశారు. అలాగే వివాదాస్పద యంత్రాలను, అంతకు ముందు సామాన్యునికి త్వరిత గతిని న్యాయం జరిగేలా న్యాయ సలహా విచ్ఛేదించుకే గాక, న్యాయ స్థానాల విధి నిర్వహణ మెరుగయేందుకు ఆయన పెక్కు చిట్కాలను సూచించారు.

పాలస్తీనా కోర్కెలకు అనువుగా పశ్చిమాసియా శాంతికి కృషి

—సమితిలో భారత్ సూచన

ఐక్యరాజ్యసమితి, డిసెంబరు 10: పాలస్తీనా ప్రజలకి తమ జాతీయ హక్కులను సంపాదించుకోవాలనే వ్యాయమైన అభీష్టాలను పరిగణనలోకి తీసుకొని, పశ్చిమాసియాలో శాంతి సాధనకి కొత్తగా ప్రయత్నాలు జరుగాలనీ, సమితి సర్వప్రతినిధి సభలో భారతీయ ప్రతినిధివర్గం సభ్యుడు శ్రీ కె. ఎన్. చావ్‌డా, మొన్న పేర్కొన్నారు.

పశ్చిమ ఆసియాపై చర్చను ,సర్వ ప్రతినిధిసభ మొన్న ముగింపు చేసిందేకాని, కమిటీపు మీరలో ఎక్కడా పరిష్కారం సాధ్యం అయేట్లు గోచరించలేదు.

చర్చల సందర్భంగా పాశ్చాత్య దేశాలు ఇజ్రాయిల్ ప్రధాన మంత్రి శ్రీ మెనాచెమ్ బిగిన్

సామాన్యుల అందుబాటులో వుండేందుకు

వైద్య విద్యా విధానంలో మార్పు అవశ్యకత

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

విజయవాడ,డిసెంబరు 10: జనసామాన్యానికి అందుబాటులో ఉండే విధంగాను, సామాన్యంగా దవాఖానాలను అరికట్టు గలిగే విధంగాను వైద్య విద్య కోర్సులు, విధానాల్లో మార్పు రావలసిన అవశ్యకత ఉన్నదని మెడికల్ ఎడ్యుకేషన్, ఎడ్మినిస్ట్రేషన్ డైరక్టరు శ్రీ డి. భాస్కరరెడ్డి స్పష్టపరిచారు.

ఆంధ్రప్రదేశ్ కళ్ళు, రాతివ్యాధులచికిత్సా కార్యకర్తల 7వ మహాసభను డా. రెడ్డి జ్యోతిప్రజ్వలన చేశారు. సభను ప్రారంభించవలసి ఉన్న వైద్య శాఖామంత్రి శ్రీ మదన్‌మోహన్, అధ్యక్షత వహించాల్సిన జోడియు వైద్యశాఖ మంత్రి శ్రీ హయగ్రీవాచారి అనివార్య కారణాల వలన హాజరు కాలేదు.

కళ్ళకు వ్యాధి నిరోధానికి ఎన్నో అద్భుత కారణ మైన మార్పులు తీసుకొన బడుతున్నాయని, అయినప్పటికీ దీనా 30లక్షల మంది దేశంలో ఈ వ్యాధితో బాధపడుతున్నారని, కావున ఈ వ్యాధిని రూపు మాపేందుకు ఇంకా చేయవలసిన శోధన, తర్యలు ఎన్నో మన ముందు ఉన్నాయని డా. రెడ్డి గుర్తు చేశారు.

ఇటువంటి సాధారణ రోగాలను అరికట్టడానికి మనం ఏ పేరుకు అర్యాలు తీసుకొన గుదువున్నది ప్రతివారు ప్రశ్నించుకోవాలని ఆయన కోరారు.

చికిత్సా తర్యాలు తీసుకొంటున్న పిల్లుం దికి ఇంకా అధికంగా రక్షణ కల్పించవలసిన అవసరం ఉన్నదని ఆయన అన్నారు.

ముఖ్యంగా పిల్లలలో ఇటువంటి వ్యాధులు సోకకుండా, వచ్చే ఏడాది బాలల సంవత్సరంగా పాటింపబడుతున్న తరుణంలో మరిన్ని సమర్థుల కార్యాలు తీసుకోవాలని డా. రెడ్డి కోరారు.

పట్టిష్టంగా పని చేయగలిగే విధంగాను, పేద ప్రజానీకానికి వైద్య సహాయంఅందు బాటులో ఉండే విధంగాను పరిశోధనాకార్యక్రమాలను పునర్వ్యవస్థీకరించుకొనవలసి ఉన్నదని ఆయన అన్నారు.

వ్యవస్థంతటి పంక్షలు ముంటుకు వచ్చి, కార్యాలు పరిశీక్షి చేయుంలో ప్రభుత్వం ఏకీ అన్ని విధా చేయూత నివ్వాలని డా. రెడ్డి అర్థించారు.

జిల్లా కలెక్టరు శ్రీ ఎ. వి. ఎస్. రెడ్డి స్వాగతం పలుకుతూ , ఇటీవల తుపాను కల్పిన సందర్భంలో వైద్యులు అందచేసిన సహాయాన్ని ప్రశంసించారు

ఈ కార్యకర్తలు చేసే కృషికి జిల్లా అధికార యంత్రాంగం తరపున తమ పూర్ణ సహకారం ఎప్పుడూ ఉంటుందని హామీనిచ్చారు.

కుటుంబ సంక్షేమం, ఆరోగ్య పర్యవేక్షణ డైరెక్టరు డా. సి. వి. రమణి పాదపీఠను ఆవిష్కరించారు.

అఖిలభారత సంఘం ప్రధాన కార్యదర్శి డా. బి. ఎం. భరియున్న, రాష్ట్ర సంఘం కార్యదర్శి డా. డి. ఉమాపతి రావు కూడా పాల్గొన్నారు. జిల్లా సంఘం కార్యదర్శి డా. డి. సుబ్బారావు స్వాగతం పలికారు.

డా. వరవీంపోరావు క్రమబద్ధ సంకేతాలను వివరించారు.

హైదరాబాదు హ్యాడ్రోగ చికిత్యకేంద్రం సూపరింటెండెంట్ డా. ఎస్. బ్రహ్మానంద రావు అధ్యక్షత వహిస్తూ, కొన్ని అవసరాలు'తప్ప మోటారుమెకానిక్‌లుగా ఉంటున్నారుని, అటువంటి వాటిని మార్కెట్ నుంచి తొలగించాలని, వాటిని నూరించేందుకు ఒక కమిటీని వేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రయోగాలు ప్రాక్టీసు చేసే వైద్యులకు తరచు శిక్షణా తరగతులను జిల్లా సంఘం నిర్వహిస్తూ ఉండాలని ఆయన సూచించారు. ప్రతి జిల్లాల్లోను కనీసం ఈ వ్యాధుల వారికి 150 పడకలయినా ఏర్పాటు చేయాలని, కాలిలను భర్తీ చేయాలని కూడా ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

చైనా జాతీయ వీరుడు

పెకింగ్, డిసెంబరు 10: చిత్తశుద్ధి క్రీడం మాజీ రక్షణ మంత్రి లిన్ పియావో అనుయాయులు ముగ్గురిని తీసుకొని వెళ్లడానికి విరాకరించిన ఒక వ్యక్తిని పోలీసర్ వోడకుండివేశారు. ఆ పోలీసర్ చోడకుండిని యిప్పుడు జాతీయ వీరుడుగా ప్రకటించడం జరిగింది. స్క్వాడ్రన్ కమాండర్ చెన్‌పియావెను 1971 సెప్టెంబర్ 13వ తేదీన హత్య చేశారు. అంతకు 24 గంటల క్రితమే లిన్ పియావో దేశం వదిలి పారిపోతూ దుర్మరణం పాలయినాడు.

లిన్‌పియావో, అతడి సతీమణి, కుమారుడు ప్రయాణం చేస్తున్న బ్రిటిష్‌నిర్మిత ట్రిడెంట్ విమానం మంగోలియా/సైబీరియా సరిహద్దులో కూలిపోయి, ఆ ప్రమాదంలో వారు మరణించినట్లు పత్రికలు వెల్లడించాయి.

చైనా సాంస్కృతిక విప్లవంలో లిన్ ప్రముఖ పాత్ర వహించాడు.



మొగల్రాజపురం కొండపై

పలువురిని విశేషంగా ఆకర్షిస్తున్న శిధిలాలు

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

విజయవాడ, డిసెంబరు 10: పట్టణం లోని మొగల్రాజపురం కొండపై ఇటీవల బయల్పడిన పురాతన శిధిలావశేషాలు పలువురిని విశేషంగా ఆకర్షిస్తున్నాయి. అది ఒక దర్శనీయ స్థలంగా తయారైంది.

మొగల్రాజపురం కొండలోని తూర్పు శృంగం పై భాగంలో సుమారు 100 అడుగుల వెడల్పుగల విశాలమైన స్థలంలో ఒక దీర్ఘచతురస్రాకారపు నిర్మాణంయొక్క శిధిలాలు రాష్ట్ర పురావస్తు శాఖ ఆధ్వర్యాన జరిగిన త్రవ్వకాలలో వెలుగులోకి వచ్చాయి.

సుమారు శతాబ్దాల క్రితం ఈ ప్రాంతపు కొండలను పునః పరిశోధన చేసిన ఈ శాఖ వారు ఇచట బయల్పడ్డ మతానికి చెందిన స్తూపాకారపుచెక్కడములను [బస్‌రిలీఫ్స్] గోడల పరి ఉన్న కొండ భాగమంతటు కనుగొని, వాస్తు విశేషాలు,ఆకారపు సాంస్కృతిక విశిష్టతలు వేకరించే తలంపుతో కొద్దిపాటి త్రవ్వకాలు సాగించాయి.

మరల దానికి సంబంధించిన విషయాలను మరి కొన్ని తెలుసుకోవాలనే సంకల్పంతో ప్రదేశ పరిశీలనానంతరం, ఇచట సుమారు 15 రోజులు త్రవ్వకాలకు శ్రీ ఎస్. ఆర్. వి. ప్రసాద్, శ్రీ డి. ఎల్. ఎన్. శాస్త్రి సాగించారు.

ఈ త్రవ్వకాల్లో ఒక దీర్ఘ చతురస్రాకారపు కట్టడం బయటపడింది. ఈ కట్టడ నిర్మాణం రెండు దశల్లో జరిగి ఉంటుందని పై వివరాలు భావిస్తున్నారు. ప్రతిపాదశలో దక్షిణ భాగమున గల సుమారు 6 గజాల పొడవు 4గజాల వెడల్పు గలిగిన ఇటుక కట్టడం, ఈ కట్టడపు గోడ ఒక గజం వెడల్పున ఉన్నది. పోయినది పోగా త్రవ్వకాల్లో బయటపడిన ఆ గోడ ఎత్తు అర గజం. ఈ దీర్ఘ చతురస్రాకారపు కట్టడం 4 అడుగుల గజాల రెండు సమచతురాకారపు గదులుగా విభజింపబడింది.

రెండవ దశలో విది ఒక రాతి కట్టడం. ఇది మొదటి దశలో నిర్మించిన కట్టడానికి ఆని ఉత్తరంగా రెండు వేదికల వలె అటు నిటు నిర్మించబడి మధ్యగా లోనికి పోయేందుకు మార్గం వదలబడి యున్నది.

ఈ కట్టడం 5—6 శతాబ్దాపు చైత్య భిధిలమని, బహుశః బుద్ధుల ధ్యాన ఉండవచ్చునని, నిర్మాణ రీతిని బట్టి పురావస్తు నిపుణులు గాహించుచున్నారు. కాని అందుకు తార్కాణమైన విగ్రహాలు కాని, నాణములు కాని దొరకలేదు.

ఈ సమున్నత ప్రదేశం ప్రశాంత వాతావరణంతో ఉండటమే గాక, పరిసరాల ప్రకృతి సౌందర్యాన్నంతటినీ ఇక్కడ నుంచి చూచేందుకు విలుస్థుండవలసి కూడా అప్పటివారు తమ కట్టడాలకు ఈ ప్రాంతాన్ని ఎంచుకొని ఉంటారనికూడా భావించబడుతున్నది.

కొండదిగువ భాగాన పురాతన్న కొండ ప్రాంతపుకి కేంద్ర పురావస్తు శాస్త్రవారు రక్షణ కల్పించి ఉన్నారు. కొండ పై భాగాన కూడ యిటువంటి రక్షణ ఏర్పాట్లు చేసి, ఈ శిధిలావశేషాలను కాపాడుకొనవలసి ఉంటుంది.

శ్రీ విద్య అవశ్యకత గవర్నర్ వివరణ

ఏలూరు డిసెంబరు 10: స్త్రీలు తమ హక్కులు, బాధ్యతలు తెలుసుకొనడానికిగాను, వారి ఆలోచన పరిధి విస్తృతమవడానికిగాను స్త్రీలు చదువు కోవలసిన అవసరం ఎంతయినా ఉన్నదని రాష్ట్ర గవర్నరు శ్రీ కె. సి. అబ్రహాం నిన్న రాత్రి ఇక్కడి సెయింట్ థెరిసా స్త్రీల కళాశాల రజతోత్సవ క్రీడా దినోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొంటూ ఉద్బోధించారు. ఆడపిల్లలు మగపిల్లల కంటే వేరుగా తక్కువారు కాదని, ఎంత్రదాయ సిద్ధమయిన మూడ భావాలకు తిలోదకాలు యిచ్చి ఆడపిల్లలకు విద్య చెప్పించాలని గవర్నరు, తల్లిదండ్రులకు హితవు చెప్పారు తమ పిల్లలను కళాశాలకు పెద్ద సంఖ్యలో పంపుతున్న పశ్చిమ గోదావరి జిల్లాలోని తల్లిదండ్రుల చైతన్యవంతమయిన మనస్తత్వాన్ని గవర్నరు అభినందించారు.

తొలుత కళాశాల ప్రిన్సిపాల సిస్టర్ జోసఫిన్ స్వాగతం పలికారు. కళాశాల బాలికలు కోలాటం, గజ్జల నృత్యం, పర్కస్ పీట్లు, కాగడ నృత్యం, మెదలగు ప్రదర్శనలు చేశారు. విద్యార్థి యూనియన్ అధ్యక్షురాలు కుమారి బి. రాధ, ఇంగ్లీషు కాలేజి వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ ప్లాసిడా మళయాళంలోమ స్వాగత పత్రాలు సమర్పించారు.

గుడివాడ మున్సిపాలిటీపై రేట్ పేయర్ల ఆరోపణ

[స్వకీయ ప్రతినిధి]

గుడివాడ, డిసెంబరు10: మున్సిపాలిటీ వారు సెప్టిక్ ట్రెంచ్ నిర్మాణమునకు ఇచ్చిన బిల్లులు క్రమ బద్ధములో యివ్వక పోవడం అధిక మొత్తం అనుకరము చేసి చోట్ల కూడా యిచ్చివున్నారని, యీ పద్ధతి చాలా అక్రమము గాన, ప్రభుత్వము వారు వెంటనే జోక్యము కల్పించుకొని తగిన జరిపించవలసిన గుడివాడ రేట్‌పేయర్స్ అసోసియేషన్ మేనేజింగ్ కమిటీ శ్రీ వుద్దిమోహనరావు అధ్యక్షతన సమావేశమై ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఇకముందు యిటువంటి అన్యాయాలు జరుగకుండా చూడవలసిందిగా తీర్మానిస్తూ అసోసియేషన్ కోరింది.

మరో తీర్మానంలో పట్టణం లో పారిశుధ్యం ముఖ్యమైనదిగా మురుగు నీటి కాల్వల నిర్వహణ చాలా అధ్వాన్నంగా ఉన్నదని, పురపాలక సంఘం వారు ఒక నియమిత కార్యక్రమముగా చేపట్టి, వీధివారీగా వార్డులలో మురుగు నీటి కాల్వలను సరైన పద్ధతిలో ఏర్పాటు చేయవలెనని, ప్రస్తుతము కొన్ని వార్డులలో ముక్కలు ముక్కలుగా కడుతున్న మురుగు కాల్వలను కూడని పని అని అసోసియేషన్ భావించింది.

గుడివాడ పట్టణంలో నుండి పోవుచున్న రోడ్లు మరియు భవనాల శాఖ రోడ్లు మరి లళ్ళన్ని స్థలాలో వుంచి, పారిశుధ్యమునకు విఘాతం కలిగిస్తున్నదని, వెంటనే ఆ శాఖ తమ రోడ్లను రోడ్లు మార్జినులను బాగు చేయించి పారిశుధ్యమునకు తోడ్పడవలసిందిగా తీర్మానించారు.

పట్టణంలో మంచి నీటి సరఫరాను నియమిత వేళల్లో చేయాలని, వచ్చేవేసవిలో నీటి సరఫరా గంటలను పెంచాలని యీ అసోసియేషన్ తీర్మానిస్తూ పురపాలకసంఘాన్ని కోరింది.

పట్టణంలో లైట్లు సరిగా లేవని, ప్రతి లైటుకు బ్రాకెట్లు , వ్యూజులు వేసి లైట్లు వెలిగే ఏర్పాట్లు గావించాలని పురపాలక సంఘాన్ని కోరుతూ తీర్మానించారు.

—:o:—

రాజమండ్రిలో 'నంది విగ్రహం'

రాజమండ్రి, డిసెంబరు 10 : ఇటీవల ఇక్కడ గోదావరి ఒడ్డున బయటపడిన విగ్రహాలు కోసం పురాతనులు చిక్కుండగా ఒక సుందర నంది విగ్రహం బయల్పడింది. పురావస్తుశాస్త్రవేత్త డాక్టర్ కె. కృష్ణమూర్తి, వాయుకళ్వాన పురావస్తు శాస్త్రవేత్తల బృందం ఒకటి ఈ స్థలానికివచ్చి పరీక్షించారు.

పాలకుర్రు కాలానికి చెందిన ప్రాచీనకుడ్యం ఉన్న జాడలను బృందం కనుగొన్నదని డాక్టర్ కృష్ణమూర్తి నిన్న ఇక్కడ చెప్పారు. ఇటుకలతో నిర్మించబడిన ఈ గోడ ఒక మీటరు వెడల్పువుంది. పాలకుర్రు కాలానికి చెందిన ఇటువంటి నిర్మాణ పద్ధతి ఇచట బయల్పడటం ఆసక్తికరమైన విషయం. ఈ చోటులో ఇంకా త్రవ్వకాలు జరిపితే ఇంకా ఎన్నో విశేషాలు బయల్పడవచ్చు. ఏ కాలంలో ఈ చోటును వారుక్కులు ఆక్రమించుకున్నారో తెలుసుకోవడం ఆసక్తికర విషయమని ఆయన అన్నారు.

తెలుగులో ఉన్న శాసనం, ఆధారంగా నంది విగ్రహం బహుశా కాకతీయుల కాలానికి చెందిన ఉండవచ్చునని డాక్టర్ కృష్ణమూర్తి అభిప్రాయపడ్డారు.

శ్రీమతి గాంధిపై శిక్షా సమస్య

కేంద్రం వైఖరికి నిరసనగా అమృతరావు ఆమరణ దీక్ష

ఒంగోలు,డిసెంబరు10: 1979జనవరి 13 నుంచి 19 వరకు ఉపాధి వారోత్సవం పాటింపబడుతుందని షెడ్యూల్డ్ కులాల ఆర్థిక సహాయ సంస్థ అధ్యక్షుడు శ్రీ టి. అమృతరావు వెల్లడించారు. హరిజనులు, బలహీన వర్గాల అభివృద్ధి కార్యక్రమాలకు రు. 1కోటి వ్యయపరచబడుతుందని ఆయన తెలిపారు.

శ్రీకాకుళం జిల్లాకు వధకాల క్రింద రు. 25 లక్షలు పంజారు కాగలదని ఆయన చెప్పారు.

హరిజనులు,బలహీన వర్గాల వారికి 300 ఒపీ మార్కెట్లను పంజారు చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నదని, ఒప్పుకొను సోలకు సెంట్రల్ బ్యాంకు సహకారం చేస్తుందని ఆయన వివరించారు.

షెడ్యూల్డ్ కులాలకు చెందిన వారికి ట్రయిలర్లు, కండక్టర్లుగా శిక్షణ ఇవ్వబడుతుందని శ్రీ రావు చెప్పారు.

మాజీ ప్రధాని శ్రీమతి గాంధిపై సభ హక్కుల సంఘం విధించకపరంపరించి తలపరి చర్యలు ప్రారంభించాలన్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా రాష్ట్ర డిసెంబరు 12 నుంచి ఆమరణ నిరాహారదీక్ష చేస్తానని ఆయన తెలియ జేశారు. శ్రీమతి గాంధికి శిక్షలు విధించడం, రేపు ఎవరినుంచి బహిష్కరించడం చేయరాదని కోరుతూ ప్రధానమంత్రి శ్రీ దేశాయ్‌కి తాము ఒక టెలిగ్రామ్‌లో కోరినట్లు శ్రీ రావు తెలిపారు.

రాష్ట్ర అఖిలపక్ష రైతుసదస్సు శనివారంనాడు విజయవాడ పద్మ కళామండపంలో సమావేశమైనప్పటి చిత్రం. అధ్యక్షవర్గం అధ్యక్షుడు శ్రీ సుంకర సత్యనారాయణ, సదస్సు నాయకులు శ్రీ కె. రోశయ్య, శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ, శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి, శ్రీ వై. వి. కృష్ణారావు. శ్రీ ఉద్దండరాజు రామం ప్రభృతులు వేదికపై ఉన్నారు.

విద్యార్థులు ఆందోళనలకు స్వస్తి చెప్పాలి: గవర్నర్ ఉద్బోధ

[స్వకీయ విశేషం]

ఏలూరు, డిసెంబరు 10: విద్యార్థులు ఆందోళనలకు స్వస్తి చెప్పి పత్రపుష్పం,వ్యాసరచన వంటి వ్యాసంగాన్ని పెంపొందించు చేసుకోవాలని రాష్ట్ర గవర్నరు శ్రీ కె. సి. అబ్రహాం నిన్న ఉదయం ఇక్కడకు సమీపంలోని విజయరాయి గ్రామంలో రు. 1.70 లక్షల వ్యయంతో నిర్మించబడిన జిల్లాపరిషత్ హైస్కూలు నూతనభవనంకు ప్రారంభోత్సవం చేస్తూ హితవు పల్కారు.

ప్రతి పాఠశాలలో లేబరేటరీ, బ్లాక్ బుక్ లైబ్రరీ, పంచి తోట వుండాలని ఆయన నొక్కిచెబుతూ , పాఠశాల భవనాన్ని పరిసరాలను శుభ్రంగా వుంచి గ్రామానికి ఆదర్శప్రాయంగా కావాలని ఉద్బోధించారు.

పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ నీలం దాక్షాయణి ప్రారంభోత్సవ సభకు అధ్యక్షతవహించారు.

తిరుపతి పూడి ఎం. ఎల్. ఎ. శ్రీ గడ్డె వెంకటేశ్వరరావు ప్రసంగిస్తూ గ్రామాలలోని రిజర్వు లదని భూములన్ని వ్యవసాయయోగ్యంగా చేసేందుకు ఒక్క గవర్నరుకే అధికారం వుంది గనుక ఆ ఉత్తర్వు ఇవ్వండి అని విజ్ఞప్తి చేశారు.

గ్రామ సర్పంచ్ శ్రీ రామానుజదాస్యులు గవర్నరుకు పుష్పగుచ్ఛం చేయగా, పాఠశాల నిర్మాణ కమిటి అధ్యక్షులు శ్రీ బి. శివరామకృష్ణారెడ్డి స్వాగత ఉపన్యాసం సమర్పించారు.

జిల్లా కలెక్టరు శ్రీ ఎం. నారాయణరావు ఎం.ఎల్. ఎ.లు కోటధనంజయ, వెంకటనారాయణ ఇతర అధికార అధికార్లు ఈ సభలో పాల్గొన్నారు. జిల్లా పరిషత్ కార్యదర్శి శ్రీ ఆర్. వి. ఎస్. సూర్యనారాయణరాజు వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ శాఖవారు ఏర్పాటు చేసి, కూరగాయల , పట్టు పరిశ్రమల ప్రదర్శనను గవర్నరు తిలకించారు.

తర్వాత గవర్నరు శ్రీ అబ్రహాం భూమి లేని పేదలకు భూమి పట్టాలను పంపిణీ చేశారు.

ప్రభుత్వ వెనుకబడిన తరగతుల బాలికల వసతి గృహం

ఇక్కడ ప్రభుత్వ అస్పృశ్యతనివారక నూతనంగా నిర్మించబడిన సాంఘిక సంక్షేమ శాఖవారి ప్రభుత్వ బాలికల వసతిగృహాంకు రాష్ట్ర గవర్నరు శ్రీ కె.సి.అబ్రహాం నిన్న ఉదయం ప్రారంభోత్సవం చేశారు.

ఏలూరు ఎం. ఎల్. ఎ. శ్రీ పసలపాటి సూర్యప్రకాశరావు ప్రారంభోత్సవ సభకు అధ్యక్షత వహిస్తూ, ప్రజలలో పర్వతకుల వేదాలు లేవని అప్పుడు వున్నారు , లేనివారు అవే రెండు వర్గాలు మాత్రమే వున్నవని ప్రజల అనుకుంటున్నారనీ, ఇరవర్గాల వారిని ఎవ నస్యత పర్చాలని, ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

జిల్లా కలెక్టరు శ్రీ ఎం. నారాయణరావు స్వాగతం చెబుతూ, జిల్లాలోని స్త్రీసంక్షేమ వెనుకబడిన, షెడ్యూల్డ్ కులాల ఆర్థిక సహాయ సంస్థల చేసిన సహాయ వివరాలను తెలియచేశారు.

గవర్నరు శ్రీ అబ్రహాం ప్రసంగిస్తూ ఈ హాస్టలుకు వెనుకబడిన తరగతుల బాలికల వసతిగృహం అని పేరు పెట్టడం పట్ల తమ ఆయిష్టత వెలిబుచ్చి ప్రభుత్వ బాలికల వసతి గృహం అని పేరు పెట్టి, అందులో ఎక్కువ మంది వెనుకబడిన తరగతుల, బాలికలకు స్థానం కల్పిస్తే బాగుంటుందని వ్యక్తిగతంగా సూచించారు.

బ్యాంకుల నుండి బుణాలు తీసుకున్నవారు , తమ భూములన్ని అభివృద్ధి పర్చుకుని, స్వతక్తి పై నిలబడాలి. అప్పు తీసుకున్న సొమ్ము సక్రమంగా తిరిగి చెల్లించాలని హామీ పల్కారు. సంఘాల సభ్యులు చేసుకున్న ఇద్దరు అంగన్వాడీలను గవర్నరు అభినందించారు.

పశ్చిమగోదావరి జిల్లా షెడ్యూల్డ్ కులాల, వెనుకబడిన తరగతుల అర్థిక సంస్థ వారి ద్వారా, ఏలూరు స్టేట్‌బ్యాంక్ 204 మందికిఅందజేసినవి రు. 52526లు ధర్మజీగూడెం స్టేట్ బ్యాంక్ వారు 13 మందికి అందజేసిన రు. 24 వేలు, ఏలూరు యునైటెడ్ కమర్షియల్‌బ్యాంక్ వారు 17 మందికి ఇచ్చిన 39 వేలు గవర్నరు అందజేశారు. రాష్ట్ర స్త్రీ సంక్షేమ కార్పొరేషన్ ద్వారా ఏలూరు స్టేట్ బ్యాంక్ 15 మందికిచ్చిన రు.37,120లు ఏలూరు యునైటెడ్ కమర్షియల్ బ్యాంక్ వారు, 10 మందికి చ్చిన రు. 500 లు, ఏలూరు కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ వారు 173మందికిచ్చిన రు.222112లు అందజేశారు. సాంఘిక సంక్షేమ శాఖ వారు ఇచ్చిన 167 జిల్లా పథకాల పట్టాలు, సమాజ శాఖవారి 17 బావులు, 56 బైలాన్ పథకం కొమగోలు నిమిత్తం రు. 49,767 లు గవర్నరు అందజేశారు.

షేక్ అబ్దుల్లా నియంతృత్వం

వైఖరి: శ్రీ బేగ్ విమర్శ

న్యూఢిల్లీ, డిసెంబరు 10: కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ షేక్‌అబ్దుల్లా నియంతృత్వ పోకడ ప్రవర్తిస్తూ, రాజకీయ ప్రత్యర్థులను అణచివేసే విధానాలు ఉంటున్నవారని జమ్మూ కాశ్మీర్ పూర్వతనముఖ్యమంత్రి శ్రీ మిర్జా అఫ్జల్ బేగ్ నిన్న విలేకర్లతో అన్నారు.. "నన్ను కలవ వచ్చే వారిపై నిఘా ఉంటోంది. నాతో దూరప్రదేశాలకు గల అధికారులు సైతం దూరప్రదేశాలకు బదిలీ చేస్తున్నారు అని ఆయన వివరించారు.

రెండు నెలల క్రితం కాశ్మీర్ మంత్రి వర్గం నుండి నైదొలగిన తర్వాత జాతీయ నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీని స్థాపించిన శ్రీ బేగ్ ఢిల్లీకి మొదటి సారిగా వచ్చిన సందర్భంలో పత్రికా సమావేశంలో ప్రధాన మంత్రి, విదేశాల మంత్రి, జనతాపార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్, రక్షణ శాఖామంత్రి శ్రీ జగజీవన్‌రాం, దేశీయాంగ శాఖ పూర్వ మంత్రి శ్రీ జనక్ సింగ్‌లను కలిసారు.

అల్లాల్లా నా పై తీసుకున్న అన్యాయంలో వారంతా ఒకే విధంగా ప్రవర్తించారు. వారికి కల్గిన అభిప్రాయం కాకు సంతృప్తికరంగా ఉంది. అన్నారు శ్రీ మీరా .

నిరుద్యోగులు కాంగ్రెసు [ఐ] అభ్యర్థిగా నాంచారయ్య : డి. సి. సి. [ఐ] నిర్ణయం

బందరు, డిసెంబరు 10: జనవరి 7వ తేదీన జరగనున్న నిడుమోలు శాసనసభ నియోజకవర్గం ఉప ఎన్నికకు ఇందిరా కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ కలపాల నాంచారయ్యను ఏకగ్రీవంగా నిర్ణయిస్తూ కృష్ణా జిల్లా ఇందిరా కాంగ్రెసు కార్యవర్గం - సర్వసభ్య సమావేశంలో నేడు నిర్ణయించారు. జిల్లా పార్టీ అధ్యక్షుడు శ్రీ కటారి సత్యనారాయణరావు అధ్యక్షత వహించారు.

గత శాసనసభ ఎన్నికలలో శ్రీ నాంచారయ్య, మార్క్సిస్టుపార్టీ అభ్యర్థి శ్రీ గుంటూరు బాపనయ్యతో పోటి చేసి 21 వేల వోట్లు పొందగలిగారు. అప్పట్లో 35 వేల వోట్లతో గెలుపొందిన శ్రీ గుంటూరు బాపనయ్య మృతిచెందగా ఈ స్థానం ఖాళీ ఏర్పడింది.

ఈ నియోజకవర్గంలోని మాజీ సమితి అధ్యక్షులు, 40 మంది సర్పంచులు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. వీరు విడిగా సమావేశం జరిపి, శ్రీ గోవాడ పుల్లయ్యను పక్షానికి ఎన్నికచేశారు. ఇందిరా కాంగ్రెసుపార్టీ టికెట్టు ఇవ్వరాదని, ఈ వ్యక్తి ఇదివరలో మూడుపర్యాయాలు కాంగ్రెసుపార్టీ టికెట్టుకు దరఖాస్తు చేసి టికెట్టు దొరకకపోయిన మార్క్సిస్టు అభ్యర్థిని బలపరచాలని తీర్మానించారు. మొత్తం రిపోర్టు ఎంది జిల్లా కమిటి కార్యవర్గ సభ్యులలో 40 మంది హాజరయ్యారు. [స్వ.వి.

A.P. DAIRY DEVELOPMENT CORPORATION LTD.
(A State Government Undertaking)

టెండరునోటీసు నం. 22/CDE/78—79 తేది. 5—12—78.

1. ఈ క్రింద వివరించిన ప్రకారం "కేసిన్ తయారు చేయుట సామగ్రిని మిల్క్ చిల్లింగ్ కేంద్రములకు మరియు డైరీలకు కేసిన్ తయారు చేయు సామగ్రి సప్లయి చేసి బిగించుట" ఖ చేయుటకు వి. పి. డయరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్, హైదరాబాద్ కొరకు మరియు తరపున సీలుచేసిన టెండర్లు యీ కార్పొరేషన్ కార్యాలయమునందు తేది : 18—1—1979 వారు మ. 3గం. లకు కోరబడుతున్నవి.

క్రమ సం.	వివరము	భరావత్తు సొమ్ము	టెండరు షెడ్యూళ్ళు ఖరీదు	కాం పిల్లలుగా (కాకు) స్వభావం	చిన సమయం
		రు.	రు.		
1.	ఆంధ్రప్రదేశ్‌నందు గల మిల్క్ చిల్లింగ్ కేంద్రములకు మరియు డైరీలకు కేసిన్ తయారు చేయు సామగ్రి సప్లయి చేసి బిగించుట.	10 శాతం	8000	52.50 ఎల్.ఎస్	2 నెలలు

2. టెండరు షెడ్యూళ్ళు దరఖాస్తులు చేసుకొనవలసిన ఆఖరు తేదీ: 20—12—78.
3. దరఖాస్తుదారులకు టెండరు షెడ్యూళ్ళు జారీ చేయబడు తేదీలు: 21—12—78 నుండి 26—12—78 వరకు.
4. టెండర్లు అందుకొనుటకు నిర్ణయించిన ఆఖరు తేదీ: 18—1—79 మ. 3 గం.
5. టెండర్లు తెరువబడు తేదీ: 18—1—79 వారు మ. 3.30 గం.
6. టెండరు షెడ్యూళ్ళ ఖరీదు రు. 52—50 లను కేవలం బ్యాంకు, లాలాపేట, హైదరాబాద్ నందు చెల్లింపబడునటు గా వి.పి. డయరీ డెవలెప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్, లాలాపేట, హైదరాబాద్—500789 వారి పేర్న డిమాండు డ్రాఫ్టు రూపంలో చెల్లించి, తేది 20—12—78 వరకు ముందుగా దరఖాస్తు చేసికొని, చీఫ్ డయరీ ఇంజనీరు, వి.పి. డయరీ డెవలెప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్, లాలాపేట, హైదరాబాద్—500789 నుండి వి పనిదినమునన్నైనా ఆఫీసు పనివేళల యందు టెండరు షెడ్యూళ్ళు పొందవచ్చును. కొన్నట్లు టెండరు షెడ్యూళ్ళు తేది 21—12—78 నుండి 26—12—78 వరకు జారీ చేయబడును.
7. టెండర్లు యీ కార్పొరేషన్ వారిచే సప్లయిచేయబడిన షెడ్యూళ్ళ యందే దాఖలుపర్చవలెను. పరరు టెండర్లు సీలుచేసిన కవరునందుంచి, దానిపైన "ఆంధ్రప్రదేశ్ నందలి మిల్క్ చిల్లింగ్ కేంద్రములకు, డైరీలకు కేసిన్ తయారు చేయు సామగ్రి సప్లయి చేసి బిగించుటకు టెండరు". గడువు తేదీ:18—1—79" అని స్పష్టంగా వ్రాసి చీఫ్ డయరీ ఇంజనీరు, వి. పి. డయరీ డెవలెప్మెంటు కార్పొరేషన్ లిమిటెడ్, లాలాపేట, హైదరాబాద్—500789 వారి చిరునామాకు పంపవలెను. టెండరుదారుని యొక్క పేరు సీలు చేసిన కవరు పైన స్పష్టముగా వ్రాయవలెను.
8. ఎట్టి పరిస్థితుల యందును టెండరు డాక్యుమెంట్లు ఖరీదు తిరిగి ఇవ్వబడదు.
9. ధరావత్తు సొమ్మును వి.పి. డయరీ డెవలెప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్, హైదరాబాద్ వారిపేర్న కేవలం బ్యాంకు, హైదరాబాద్‌నందు చెల్లింపబడునటు గా క్రాస్ బ్యాంకు డ్రాఫ్టు రూపంలోచెల్లించవలెను. ధరావత్తు సొమ్ము యొక్క వివరాలు సీలుచేసిన కవరు పైభాగమున వ్రాయవలెను. ధరావత్తు సొమ్ము లేకుండా చేరు టెండరు అచ్చితంగా తిరస్కరింపబడును. నిజానా మినహాయింపు పుష్ప యదేచ్ఛయం సీలుచేసిన కవరు పైన వ్రాయవలెను.
10. పోస్టునందు పంపబడిన టెండరు డాక్యుమెంట్లు అందకపోయినను, ఆలస్యమైనను యీ కార్పొరేషన్ బాధ్యత వహించదు.

చీఫ్ డయరీ ఇంజనీర్,

ఎన్ సి ఇ ఆర్ టి

నేషనల్ ట్యాలెంట్ సర్చ్ పరీక్ష 1979

500 నేషనల్ ట్యాలెంట్‌సర్చ్‌స్కాలర్‌షిప్‌లను బహూకరించుటకై నేషనల్‌కౌన్సిల్‌ఆఫ్‌ఎడ్యుకేషనల్‌రిసర్చ్(NCERT)(ఎయిడింగ్ సెంటర్‌చే వ్రాతపరీక్ష 408 కేంద్రములలో ఆదివారం 1979 మే 6వ జరుపబడును. X, XI మరియు XII తరగతులలో (1978నవంబరు1నాటికి) చదువుతున్నట్టి మరియు ఈ తరగతుల ఆధారున ఒక బోర్డు / యూనివర్సిటీ సర్టిఫికేట్ పరీక్షలు నిర్వహించి పర్టిఫికేట్లు యిచ్చే పరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థులు పై పరీక్షలకు హాజరగుటకు అర్హులు.

నేషనల్ టాలెంట్ అవార్డులకై త

డాక్టర్ కబుర్లు

కలరా-1

పూరికి పూరి తెడిపిపెట్టుకుపోగల భయంకరమైన రోగాలలో కలరా రోగం ఒకటి కనుక్కొన్నది.

ఈరోగ పుట్టుపూర్వోత్తరాలు

1817వ సం. లో మొదట ముందుగా భారతదేశంలో ఈ రోగం ప్రారంభమయి నట్లు తెలుస్తున్నది. తర్వాత రెండు సంవత్సరాలకే, అరేబియా, ఆఫ్రికా, అమెరికా మొదలగు దేశాలకు ఈ రోగం వ్యాప్తి చెందినట్లు తెలియవస్తున్నది. 1890వ సం. ప్రాంతాలకల్లా ఈ రోగం ప్రపంచంలో సమస్తాలకు వ్యాప్తి చెంది, కొన్ని లక్షల ప్రాణాలను బలిగొన్నది.

మనదేశంలో ఈ శతాబ్దం మొదట భాగంలో సాధారణంగా ఈ రోగం వచ్చుతంగా రావటం జరిగింది. ప్రస్తుతం ఈ రోగం కొద్దిగా తగ్గుముఖం పట్టినట్లు కనపడుతున్నా చెదురుమదురుగా ఈ రోగం రావడం అన్ని రాష్ట్రాలలోను ఉన్నట్లు ప్రభుత్వ అంచనాల ప్రకారం తెలియవస్తున్నది.

వానాకాలంలోను, ఎక్కువగా ఎండలు కాస్తున్న రోజులోనూ ఈ రోగం వచ్చే అవకాశం ఉన్నది.

ఈరోగం దేనివల్ల ఏర్పడుతుంది ?

కలరా విబ్రియో అనే సూక్ష్మక్రిమి [బాక్టీరియా]వల్ల ఈ రోగం వస్తుందని 1883వ సం.లో కాక్ అనే శాస్త్రజ్ఞుడు కనుగొన్నాడు. ఇరవయ్యో శతాబ్దపు మొదటి భాగంలో ఈ క్రిమియొక్క పూర్తి లక్షణాలను తెలుసుకోవటం జరిగింది. వీటిలో మానవులకి బాగా కలిగించే దుష్ట రకాల విబ్రియోలను కనుగొన్నారు. వాటిలో ఇనాబా, ఒగావా, ఎల్‌టార్ అనే రకాలు ముఖ్యమైనవి.

ఈ రోగం మనుష్యులకి మాత్రమే వస్తుంది. జంతువులకు రాదు.

ఈరోగం ఎలావ్యాప్తి చెందుతుంది ?

మనుష్యుల స్వాధీనలంపంవల్ల, ఒక పూరి నుంచి ఇంకొక పూరికి, ఒక దేశాన్నుంచి మరొక దేశానికి ఈ రోగం వ్యాప్తి చెందుతుంది. ఒక పూరిలో ఈ రోగం ఏలంతో కలుషితమయ్యే మంచినీటి ద్వారాను, మురుగు నీటి గొట్టాలలోని నీరు మంచినీటి గొట్టాలలోని నీటితో కలుషితమైనప్పుడు కూడా ఈ రోగం పెద్దపెట్టున రావడం జరుగుతుంది.

ఈ క్రిమి నోటి ద్వారా శరీరంలో ప్రవేశిస్తుంది. ఈ క్రిమి శరీరంలో ప్రవేశించిన అయిదు లేదా ఆరు గంటలు లోపల రోగి లక్షణాలు బహిర్గతమవుతాయి. అజీర్ణపదార్థాల వల్ల, పానీయాల వల్ల ఈ క్రిమి శరీరంలో ప్రవేశం ఏర్పడుతుంది.

రోగి దుస్తులు ఉతికేటప్పుడు సామాగ్రి, ఈగలు మనుష్యులవాటి ద్వారా కూడా ఈ రోగం ఒకరి నుంచి ఇంకొకరికి రావటం సంభవిస్తుంది.

రోగ లక్షణాలు ! విరేచనాలవటం ఈ రోగ మొదటి లక్షణం. ఇవి నీళ్లలాగానూ, బియ్యం కడిగిన నీటి రంగులోనూ ఉంటాయి. ఈ విరేచనాలలో కఫం, నెత్తురు కూడా కనిపించి ఉండవచ్చును. ఈ విరేచనాలు ఒక దాని వెంట ఒకటి అవుతూనే ఉంటాయి. కొంతసేపటికల్లా వాంతులు మొదలవుతాయి. సరి అయిన వైద్య సౌకర్యం లేకపోతే చేతులు కాళ్లు చల్లబడటం, కాళ్ల వీపులు వీర్రవీగుతాయి. అంతిమదశలో కళ్లు బాగా పోయి, మూత్రపిండం పిడికి శరీర స్మారకం తప్పిపోతుంది. వెనువెంటనే చికిత్స లభ్యంకాకపోతే ఈ రోగం వల్ల మరణించే వారి సంఖ్య చాలా అధికం.

మిగతా వివరాలు గురించి వచ్చే వారం తెలుసుకుందాం!

— డా. కె. వెంకటేశ్వరరావు

ప్రభుత్వం నిర్ణయించిన పచ్చిబియ్యం ధరలు మిల్లర్లకు నష్టదాయకం

నిరుటి రేటు మీద, ఈ సంవత్సరం ధాన్యంధర రు 8లు బియ్యంరేటు రు. 12 లకు పెంచాలి కాని గత సం. నిర్ణయించిన దామాషా ప్రకారం ఈ ఏడాది ధాన్యం ధరలమీద బియ్యం ధరలు నిర్ణయించటం జరగలేదు. ఆ దామాషా పద్ధతిలో నిర్ణయించినపుడు బియ్యంధరలు ఈ క్రింది విధంగా ఉండాలిగాని తక్కువగా నిర్ణయించారు

(1) ఎస్. ఎస్. ఎస్. ఎస్. అత్యంత సైన సూపర్‌ఫైన్ రు. 162—63. (2) ఎం.ఎస్. మీడియం (మీడియం వగైరా) 150—69, (3) ఎస్. బి— పెద్దగు రకం (అక్కుల్లు వగైరా)139—70 (4) ఎస్. బి—పెట్టిరకం (జయా వగైరా) 135—78.

ఈ ధరల తేడాలగాక ఈ సంవత్సరం బియ్యం సేకరణకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన ప్రమాణాలవల్ల పచ్చిబియ్యం మిల్లర్లకు ఈ దిగువ కారణాలవల్ల నష్టం వస్తుంది పైగా ఇది ఆచరణ సాధ్యం కూడా కాదు.

(1) బియ్యం పాలిష్ 5 శాతం పెంచడంతో బియ్యం దిగుబడి తగ్గి, మాకులు తవుడు దిగుబడి పెరగటం.

(2) మాకులు పారిస్‌పేటరు, కట్టు, యింకా తక్కువ రకం బియ్యం ప్రమాణాలు, టాలెరెన్సు, రిజక్షను లిమిట్లు తగ్గించినందున, నిర్ణయించిన ప్రమాణములో సాధారణంగా అవరణ సాధ్యం కావడంవల్ల, ప్రభుత్వ అవార సంస్థకు బియ్యం ఎగుమతులు బారీగా జరిగేందుకు చిక్కులు కల్గుతున్నాయి.

(3) రిజక్షను లిమిట్‌ను దాటిన బియ్యంను ప్రభుత్వం ఏ మాత్రము కొనుగోలు చేయక పోవడంతో మిల్లర్లు యిబ్బందులకు లోనవుతున్నారు.

లోగడ మాదిరి షెలుకట్టుతో ఒకే ఎత్తి చేసుకునే పద్ధతి పునరుద్ధరించనిదే కొత్త ప్రమాణములతో బియ్యం ఎగుమతులు సాధ్యంకావు, ప్రభుత్వ ప్రమాణములకు లోబడక ఎగుమతి చేస్తే మిల్లర్లు నష్టపోక తప్పదు.

1978—79 సంవత్సరం నిర్ణయించిన ప్రమాణములలో సూచించిన కట్టుమేరకు బియ్యత ధరలు పెంచటం అవసరం.

గత మూడేళ్ళుగా తుపానులకు దెబ్బతిన్న ధాన్యంవల్ల పచ్చిబియ్యం మిల్లర్లు ఎన్నో నష్టాలకు లోనయినారు. తిరిగి ఈ సంవత్సరం కూడా నష్టపోవటం సమంజసంకాదు.

ఈ పరిస్థితులలో రైతుల నుండి మిల్లర్లు పచ్చిబియ్యంకు ధాన్యం భారీగా కొనుగోలు చేయటం ఎలా సాధ్యపడుతుంది ?

అందుచేత ప్రభుత్వం బియ్యం మిల్లులలో తీసుకొనుటలో గత ఏడాది పద్ధతిలో స్పెసిఫికేషనులు అమలు పరచటం జరగాలి. అలా జరిగినప్పుడు పోయిన ఏడాది మాదిరిగా పచ్చిబియ్యం, భారత అవార సంస్థ తీసుకొనటం జరిగినప్పుడే మిల్లర్లు రైతులవద్ద ధాన్యం ఎప్పటికి కప్పుడు కొనుగోలు చేయడం అవకాశాలుంటాయి.

బి బియ్యం చెల్లించిన మిల్లర్లకు ఎప్పటికప్పుడు యితర రాష్ట్రాల రవాణాకు పర్మిట్లు జారీ చేస్తే మిల్లర్లకు ఆర్థికంగా కొంత అవకాశాలుండి ధాన్యం కొనుగోలు చేసేందుకు మరింత బలం కూడా కల్గుతుంది.

ప్రభుత్వం ఈ విషయాలన్ని పరిశీలించి మిల్లర్లకు తగు న్యాయం చేయగలదని ఆశిస్తాము.

— వేమూరి వెంకటరత్నం
అధ్యక్షులు
బందరు రైసుమిల్లర్ల వర్తకుల సంఘం.

రాజకీయ పార్టీలు-నిధుల వసూళ్లు

రాజకీయ పార్టీలు ఎన్నికలలో పోటీ చేయడం కొరకు నిధులవరము అనే విషయం అందరికెరిగినదే. నేటి ఎన్నికల వ్యవస్థలో ఏ ప్రజా ప్రతినిధి కూడా లాభం పరిగ్గా ఖర్చుచేసిన మొత్తపు లెక్కలను ఎన్నికల కమిషన్‌కు ఈయడంలేదు.

నేటి మన రాజకీయనాయకులకు విడివిడా ఎంత పోషరిజం గూర్చి కబుర్లు చెప్పినప్పటికీ ఎన్నికలొచ్చేటప్పటికి ధనవంతులు లంటే పెట్టుబడిదారుల దగ్గరకు వెళ్లక తప్పడంలేదు.

1977 మార్చి ఎన్నికలలో శ్రీమతి ఇందిరాగాంధి పెట్టుబడిదారుల నుండి సుమారు 113 కోట్ల రూపాయలు వసూలు చేసిందని మన గూడవారిశాఖ లెక్కలు తీసిందట. ఏ పెట్టుబడిదారుడు కూడా పూర్తికనే సరదాకు డబ్బు పెట్టుబడి పెట్టడుకదా !అయినా జనతాగెలవడంలో వారి పెట్టుబడికి తగిన ప్రతిఫలం వచ్చియుండక పోవచ్చు. అయితే అంత మాత్రాన నిరుత్సాహపడితే వ్యాపారం ఎలా చేయగలరు చెప్పండి. జనతాలో ఉన్న పెద్దలకు కూడా తమ ముడుపులను చెల్లించుకుంటూ పనులు చక్కగెట్టుకుంటున్నారని కొందరు గిట్టని వాళ్లంటుంటారనుకోండి.

అందునా అధికారంలో ఉన్నటువంటి వారికేకాకుండా, వారి కుమారులకు అంతు లేని పలుకుబడి లభిస్తుంటుంది. అధికారంలో ఉండేవారికి తమ పిల్లలపై అంతులేని ప్రేమ, గుడివారం కూడా ఉంటుందనుకుంటున్నాను. అయినా వాళ్ల పడబడి తెలిసినప్పటికీ, రాజకీయాలలో వాళ్లకు ప్రవేశం లేదని బుకాయిస్తుంటారు.

కేంద్రమంత్రి మండలి సమ్మిళితకారు శ్రీమతి ఇందిర వసూలు చేసిన 113కోట్ల రూపాయల గురించి వివరాలు చేయించవని కోరారట. ఈ రోజులలో ఏ రాజకీయపార్టీ వసూలు చేయడంలేదు. ఇలు వంటి చిన్న చిన్న విషయాలను గురించి ఆలోచించడం వృథాయేనని మన ప్రధాని సలహా ఇచ్చినట్లు వినవచ్చింది. అవును మరి శ్రీమతి ఇందిరాగాంధి విదేశాలలోనే పర్యటిస్తూ ఉండగా ఇలా అనడం కుదురుతుంది. ఆమె ఎక్కడ ఉన్నా ప్రభుత్వం ఈ విషయంలో కూడా పునరాలోచన చేయగోర్తాను.

బి. ఏ.రామారావు, 9వార్డు,తణుకు.

లేఖలు

చక్కెర మిల్లులు

అయ్యా! ఈ మధ్య చక్కెర ఫ్యాక్టరీలు జాతీయం చేయుట గురించి అర్డినెన్సు మన రాష్ట్రపతిగారు విడుదల చేసినారు. రైతులకు బకాయిలు చెల్లించనని, సకాలములో తిరగవని, తదితరములైన లాభాలు వగైరాలకు అని పొందుపర్చినారు. చాలా సంతోషం. కాని కార్మికుల యిబ్బందులు తెలియచర్చుటకు వీలు కల్పించనిని, ఫ్యాక్టరీ కార్మికులను చాలా చిన్న మాపు మాపుకున్నది. ఎన్నో సీజనుల నుంచి ఫ్యాక్టరీలను నమ్ముకున్న కార్మికులను, పర్మినెంటు చేయక యిబ్బంది కలిగించే ఫ్యాక్టరీలు ఎన్నో ఉన్నాయి. కార్మికుల బోనస్సు విషయంలో కూడా కొందరికి బోనస్సులు, మరికొందరికి బోనస్సు ఇవ్వక ఎగ నామము పెట్టిన ఫ్యాక్టరీలను కూడా జాతీయపరం చేసి ఉన్నట్లయితే కొన్ని ఫ్యాక్టరీలలో కార్మికులకు, రోటీ కర్రలు యిబ్బందులలోబాటు వారికి కొంత కొత్త అర్డినెన్సు వల్ల లాభము కలుగు సమయంలో సందేహములేదు. 15 సీజనులు పైగా సీజనులు పర్మనెంటు ఉన్నా వారికి పర్మినెంటు లేకపోవుటయు, వారి పదుమ్ము పెరిగి, ఇతర ఆదాయము లేనందువల్ల అనేక వందల మంది కార్మికులకు చాలా యిబ్బందిగా ఉన్నది. వారి మీద చెప్పుకొనుటకు లంజపూరుల్లో, ప్రభుత్వములో కొంతలోపం కనిపించుచున్నది. కొత్తగా వచ్చిన అర్డినెన్సులో కార్మికుల యిబ్బందులకు గురి అయ్యే ఫ్యాక్టరీలను కూడా జాతీయం చేయుదలచినట్లయితే కొన్ని వందల కార్మిక కుటుంబములకు మేలయినదగును. అర్డినెన్సు అక్షరాలా అమలుచేయగా దాని అస్థిత్వం చూడలేక కోపంలో పంచి ఉడుతూ పంచాక్షరుల్లోనైనా పాము రాయ వేసి చేడి విమర్శకులు విడుచుకొని లక్ష్మణుడిలాగున్నాడు:

లక్ష్మణుని కోపం

అనాథ బత భూతానాం
నాథస్త్వం వాసవోనమ:
మయా ప్రేష్యేణ కాకుత్స్థ !
రక్షితం పరితప్యసే 23

రఘుపతీ! ముల్లోకాల పోర ఇంద్రుడొక్కడే నీకు సాటి. అలాటి జీవులోకే ఈశ్వరుడవు. అనాథుడు లాగా నివారిస్తా వెందుకు?... నాకైతే నేను నీతో ఉండగా విస్మరించుడు లాగా దుఃఖించడమేలా?

(సశేషం)

ఉద్యోగాలు

అయ్యా! 18.11.78తేదీ దినపత్రిక లేఖలు శీర్షికలో సోదరి కుమారి బి.రాధ, హైదరాబాదు నుండి వ్రాసిన లేఖ చదివి, ఈ లేఖ వ్రాయకుండా ఉండలేకపోయాను. అసలు లేఖనో ఆంధ్రప్రదేశ్‌లోని ఉద్యోగాన్ని ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగులకే అందితమవాలని ఎంతో ఖచ్చితంగా వ్రాశారు. పాపం. తమ రాష్ట్రంలో ఉన్న కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా, తమకే ఉద్యోగాలు కావాలంటే యితర రాష్ట్రాల ప్రజలు ఏం చేయాలి. గడ్డి కోయాలా? తమ రాష్ట్రంలో యితర రాష్ట్రాల వారు ఉద్యోగాలు చేస్తున్నట్లు, ఇతర రాష్ట్రాల్లో కూడా ఆంధ్రులు ఉద్యోగాలు చేస్తున్నారనగా సోదరి మరిచిపోయారేమో! ఇక్కడ ఆంధ్ర బ్యాంక్‌లో ఉద్యోగులంతా ఆంధ్రులే, మీరు చెప్పే విధంగా అయితే ఇక్కడింకా ఒకరిద్దరే ఉండాలిగా. ఆంధ్రలో ఉద్యోగాలు ఆంధ్రులకే దక్కితమైతే, ఆంధ్రులంతకే ఉద్యోగాలు దొరుకుతాయని ఆశపడుట ఒక పొరబడి, అలా జరిగితేనే యితర రాష్ట్రాల్లో ఉద్యోగాలు చేస్తున్న ఆంధ్రులందరు చింతకు ఆంధ్రప్రదేశ్‌కే చేరుకోవలసి వచ్చి, పరీ యిబ్బంది కలుగుతుందన్న సత్యాన్ని మరచిపోయారు.

కోట వెంకటరమణ, జవరవీధి, ఒరంపురం – 760 002.

తాటిదేముంది ?

అయ్యా, నేటి 10—11—78వ శ్రీ మొవ్వా రామారావు 'రక్షణ ఎలా సంభవము?" అన్న లేఖ చదివి శ. ఉత్తరము వ్రాయక అవసరం కాదు.

రామారావుగారు అడవారికి రక్షణ లేకపోవటానికి కారణం స్త్రీలే అని చాలా ప్రయాసపడి వివరించారు. అందుకు అభినందనీయులే. కాని పురుషులు అందుకు కారణం కాదు అని చెప్పటానికి ఈ విధమైన అధునాతన స్త్రీలనే ఆకర్షించబడని పురుషులెంతమంది ఉన్నారు? అని ప్రాయటంతో అతని పాక్షిక తత్వం బయటపడింది. ఉన్న స్త్రీలందరూ స్త్రీ మొదలు మనిషి ఆ తరువాతే స్త్రీ అని గుర్తించిన ప్రతి పురుషుడు తప్పక ఖండిస్తారు. (రాగిపాడినే త్రుప్పుకని తాటిదేముంది?)

పుష్పిలో మానవజాతి ఉండాలంటే స్త్రీ పురుషుల కలయిక అవసరము. అది లేనప్పుడు మానవజాతి లేదు. మానవ జాతి లేని మానవత్వమెక్కడిది? కాబట్టి మానవత్వం పరిపూర్ణత చెందాలంటే స్త్రీ పురుషుల సమానతను మనం గట్టిగా నమ్మాలి, ఆచరించాలి.

దామర్ల వేంకటేశ్వరరావు డా. కిష్టన్న కుమార్తె, చేపేత కాలనీ, ఇం. నెం. 7, మంగళగిరి.

మూర్ఛలకు మందు

అయ్యా, బిడ్డలకు పిచ్చి చిన్న బిడ్డ చేష్ట [మూర్ఛ] వచ్చినట్లు తెలియగానే కొంచెము జవక్షారము, నుప్పునూను కలిపి వాసన చూపించవలెనని ముక్కులోనికి మిరియాల పొడరును రెండు బొట్టు వదలవలెను. అట్లు కాకుండిని తుమ్మి బొడ్డును మూరి పసరు తీసి రెండు బొట్లు ముక్కులోనికి వదలవలెను. వెంటనే విరేచనము వరకు మందు వేయవలెను. బిడ్డ తలీరమునకు కర్పూర తైలమును గాని, ఆముదమును గాని, పూసి నీరొండ కాచవలెను. కడుపులోనికి స్వర్ణముక్తాది గుటికను అర్థ నుండి ఒక గింజ ప్రమాణము వరకు తేనెలో రంగరించి నాకించేది.

పెద్దవారికి మూర్ఛరోగానికి ముఖము నీరు నీళ్లు చల్లవలెను. ఈ రోగగ్రస్తులకు దెబ్బతగులకుండా ముందు జాగ్రత్త పడవలెను. కడుపులోనికి సువర్ణ సూర్యావర్తి లోపలకు రెండు పూటలా పోయడి. సర్వగ్రంథ చూర్ణము బటామాంసి చూర్ణమును ఒక్కొక్కటి 5 నుండి 10 గింజల ప్రమాణము వాడవలెను. తలకు బంగారులక తైలమును గాని, బ్రాహ్మీ తైలమును గాని వాడవలెను. లేదంటే ధన్వంతర తైలం లేక బలాగుడూచ్యాదితైలమును పర్యాయం వలెను. ఈ ఆపధమములు ఆయుర్వేద మందులషాపులలో లభ్యమగును.

డాక్టర్ తలుపూరు నాగేశ్వరరావు [రూరల్] కార్పేటినగర్ అస్పత్రి వైద్యులు చంద్రగిరి – 517 101.

వేతన కార్యదర్శులు

అయ్యా, గ్రామీణ సహకార పరపతి సంఘములలో వేతన కార్యదర్శులుగా పోస్ట్ ఎమిలియన్ జాబ్ ప్రోగ్రామ్, క్రింద రాష్ట్ర వ్యాప్తముగా సుమారు 3500 మంది కి పైగా మనుష్యులను నియమించారు 5 సంవత్సరములు కావచ్చుచున్నది. కాని మేము నియమించబడినప్పటి నుండి నెలకు వేతనము రు. 150 లు [కన్‌సాలిడేటెడ్] గా యిచ్చుచూ తే. 1.7.77 నుండి రు. 250 లకు పెంచబడినది. ఈ జాబ్ ఎ మిలియన్ జాబ్ ప్రోగ్రామ్ క్రింద నియమించబడిన యితర అన్ని శాఖలలోని ఉద్యోగులందరికి వారి ఉద్యోగములను గుర్తించి, భాగువరచి పూర్తి జీతములు, యితర అలవెన్సులలో సహా యిచ్చుచూ వారికి ప్రభుత్వ వర్తీసు కండిషనులు వర్తింప చేసియున్నారు. కాని మాకు యింత వరకు ఎలాంటి సదుపాయములు కల్పించి యుండలేదు. ఈ తరుణములో మాకు యిచ్చు స్వల్ప జీతములు చాలీ చాలక కడుపు కాల్చుకొనుచూ కుటుంబమును పోషించలేని దుర్భర స్థితిలో జీవితము గడుపుచున్నాము. సహకార సంఘముల పరిపీకరణ పథకము క్రింద చేసినకార్యదర్శి పని చేయుచున్న సంఘములకు యితర చిన్న సంఘములు కలిపియున్నారు. సహకార సంఘముల ద్వారా అన్ని రకములైన విత్తనపర వస్తువులు, ఎరువులు, పురుగు మందులు సంఘ సభ్యులకు సరఫరా చేయుచున్నందున వేతన కార్యదర్శి యొక్క పని భారము పెరిగినది. అంతే గాకుండా సంఘసభ్యులకు అన్ని రకములైన ఋణ వసూళ్లు పాయములు కలిగించు చున్నందున పని భారము పెరిగింది. ఇందు వలన సహకార సంఘములలో పని చేయుచున్న వేతన కార్యదర్శుల ప్రభుత్వ మరియు ప్రయివేటు సంస్థలలో పని చేయు ఎల్.డి.సి. వలెనున్నది. "సమాన పనికి సమాన వేతనము" మూల సిద్ధాంత ప్రాతిపదికపై సహకార సంఘములలో పని చేయుచున్న అందరు వేతన కార్యదర్శులకు ఎల్.డి.సి.కియిచ్చు జీతము యివ్వించవలసిన దిగా గౌరవనీయులైన సహకార శాఖామాత్యులకు మరియు సహకార సంఘముల రిజిస్ట్రారు వారిని ప్రార్థించుకొనుచున్నాము.

కనుక దయయుంచి పత్రికా ముఖముగా అయిన మా ఆర్యుడ్డ నివేదన మన్నించి మా యొక్క దీనావస్థను గుర్తించి మాయొక్క కష్టములను చూచి, మా కనీస కోర్కెలను మన్నించి మాకు తగిన న్యాయము చేయగలరని గౌరవనీయులైన సహకార శాఖామాత్యులను, మరియు సహకార సంఘముల రిజిస్ట్రారు వారిని ప్రార్థించుకొనుచున్నాము.

ఎస్. కృష్ణారెడ్డి, జనరల్ సెక్రటరీ ది ప్రకాశం జిల్లా కోఆపరేటివ్ కాడర్ స్కీము పెయిడ్ సెక్రటరీస్ ఎంప్లాయిస్‌యూనియన్. రిజిస్టర్డు నెం.369 ఒంగోలు.

చిత్రసమీక్ష :

ప్రేమపూజారి, మరో అహల్య

'మనవడిలలు' చిత్రం 'ద్వారా కొత్త పరవడిని సృష్టించిన విజయ ఆపిసీడు యిప్పుడొక సరికొత్త ప్రయోగం చేశారు. ఏదో ఒక పరభాషా చిత్రాన్ని మాత్రమే తీసుకుని దాని అనువదించి చూపకుండా కన్నడ, మళయాళ భాషలలోని రెండు ఉత్తమ చిత్రాలను ఆయన తనదైన ఎంచుకొన్నారు. "మనిషిలో సగం పుంటుంది. సగంలో మనిషి వుండ కూడదు." అనే సిద్ధాంతాన్ని ముఖ్యాంశంగా తీసుకుని, ఈ రెండుచిత్రాలలోని పన్నిచేతాలను అంటుకునగుణంగా ఆయన జోడించేశారు. నిర్మాణంలో స్క్రీనింగ్ అనేది ఎంత ముఖ్యమో ఈ కొత్త ప్రయోగం ద్వారా ఆయన నిరూపించారు. అంతేకాదు, పెద్దుకోడగిన మరో విషయం వుంది. రెండు పరభాషా చిత్రాలను అనువదించి చూపిస్తున్నామని ఆయన ప్రముఖ నటుడు రావు గోపాలరావు ద్వారా చిత్రంలో స్పష్టంగా చెప్పించారు. విజయవాహినీడు, నిర్మాత మాగంటి రవీంద్రవాడి వారని ఎంచుకొన్న చిత్రాలు ఆయా భాషా చిత్ర రంగాలలో పేరెన్నికగన్న పుట్టప్పకవిగల్ శ్రీకాంతయ్యగారలవి. పుట్టప్ప చిత్రం అన్న పూర్ణ అనే అంధ యువతి కథ. ఆమె భర్త రామయ్య. ఆమెకు చెడ్డవాడొడుగా వుంటాడని యింట్లో పెట్టి వెళ్ళిన కురూపి సింహాద్రి ఈ చిత్రంలో ప్రముఖ పాత్ర వహిస్తాడు. ఆమాయకురాలుకున్న సింహాద్రి వల్ల తనకు హానిరమంచన అవ్యాయం జరిగిందనుకొన్న అన్న పూర్ణ ఆతడిని చావబాదక కొడుతుంది. అందుకూ, ఆకర్షణ, సంపద వుండి పగ తీరు లేని ఒక యువ చిత్రంతు వును సలహా తీసుకోవడానికి వేణు అనే కిరాడి చేసిన ఎత్తుగడలు చివరలో అదే వేణు ఆ యువతిని రక్షించడానికి చేసిన కృషి రెండో చిత్రంలో యిలివృత్తం. మొదటి చిత్రం లో ఆరతి నటన ప్రేక్షకుల గుండెల్ని కుదిపి వేయగా రెండో చిత్రంలో కుమ్‌కుమ్ నటన, ఆతడి కోసం వీటూరి వ్రాసిన మాటలు, నెమ్మక అప్పుడప్పుడు రావుగోపాలరావు వ్యాఖ్యానమూ కదుపుబ్బ నవ్విస్తాయి. రాజాచంద్ర, చక్రవర్తి ప్రభృతులు. ఈ చిత్ర నిర్మాణంలో సహకరించారు. రావు గోపాలరావు అన్నట్లు, రెండు అందమయిన పుష్పాలను ఒక మాలగా కట్టినప్పుడే ఆ పుష్పాల అందమేమిటో తెలుస్తుంది. లక్ష్మి ద్వారా ఈ చిత్రం విడుదలయింది.

— వెంకటావ్

వార్తాకదంబం

గుంటూరులో దేవాలయోద్ధరణ కార్యక్రమాలు

గుంటూరు, డిసెంబరు 10: గుంటూరులో నేలకొండిన శ్రీ జన్నాలి వెంకటేశ్వర, ఆంజనేయస్వామి దేవాలయ ఉద్ధరణ కార్యక్రమాలు పెద్దపెట్టున చేపట్టబడినవని, వీటిలో మొదటిదశగా రూ. 50,000 ల వ్యయంతో శ్రీ వెంకటేశ్వర ఆలయంలో నిర్మించబడిన గాలిగోపురానికి, లధివ్యయంపై నిర్మించబడిన శ్రీ ఆంజనేయస్వామి గాలిగోపురానికి సంక్రాంతి ప్రాంతాల ప్రారంభోత్సవం చేయతలపెట్టినామని ఆ ఆలయ ట్రస్టు బోర్డు అధ్యక్షుడు శ్రీ పచ్చల కోటేశ్వరరావు భక్తుడ పత్రికాప్రతినిధులకు తెలియజేశారు.

శ్రీ జన్నాలస్వామి ఆలయం జీర్ణదశలో వున్నదని, దాని పునరుద్ధరణకు ప్రత్యేక పథకం పరిశీలించబడుతున్నదని కూడా అయన తెలిపారు.

• • •

మచిలీపట్నం, ఫతేపూర్ ఉపఎన్నికలలో జనతాపార్టీ విజయం శ్రీవిశ్వనాథ్‌సింగ్ ప్రభావమేనని, డా. భూజీ వేసిన ప్రకటన పార్టీలో వర్గదోరణిని రెచ్చగొట్టినదని, ఆ విజయం యావజనతాపార్టీ విజయమని గుంటూరుజిల్లా జనతాపార్టీ కార్యవర్గ సభ్యుడు శ్రీ వరం వెంకటేశ్వరరావు ప్రకటించారు.

• • •

గుంటూరు చార్టర్డ్ అక్కౌంటెంట్ విద్యార్థి సంఘ సర్వసభ్యసమావేశంలో క్రింది కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోబడింది :

అధ్యక్షుడు : శ్రీ కె. నరసింహారావు (చార్టర్డ్ అక్కౌంటెంట్), ఉపాధ్యక్షుడు : శ్రీ జె. మురళీకృష్ణ, కార్యదర్శి : శ్రీ వి. వి. ఎస్. రవి, సంయుక్త కార్యదర్శి : శ్రీ వి. రవీంద్ర, కోశాధికారి : శ్రీ వి.వి. బ్రహ్మేంద్ర రావు.

చిత్తూరులో క్రైస్తవుల కోర్కెల దినం

చిత్తూరు, డిసెంబరు 10: వివిధ తెగలకు చెందిన (కాథలిక్కులు,బాప్టిస్టులు) క్రయిస్తవులు ఇటీవల భక్తుడ అ. భా. క్రైస్తవుల కోర్కెల దినం పాటించారు. సుమారు 500 మంది సవుపంగా వూరేగింపుగా వెళ్లి కలెక్టరుకు విజ్ఞాపన పత్రం సమర్పించారు. క్రైస్తవులను పెద్దాబ్జ కులాల బాధితులే చేస్తేం దుకు ఉత్తర్వులు సవరించాలని, 1955 పౌరహక్కుల చట్టంలో కూడా, ఇందుకు తగిన పట్టుగా మార్పులు చేయాలని వీరు కోరారు.

విజయనగరం లయన్స్‌క్లబ్బు

విజయనగరం, డిసెంబరు 10: ఇటీవల విజయనగరం కంటోన్మెంటు లయన్స్ క్లబ్బు వార్షిక ప్రెజెంటేషన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొంటూ లయన్స్‌జిల్లా గవర్నర్ (324సి) డా. ఎల్. భాస్కరరెడ్డి లయన్స్ సభ్యుల దృక్పథంలో మార్పురావాలని, సలహా యిచ్చారు. సంప్రదాయికంగా చేపట్టే సేవా పథకాలకు బదులు, గ్రామీణ ప్రాంతాలలో దళితవర్గాల పంక్షేమానికి ఉద్దేశించిన పథకాలను వారు చేపట్టాలని సూచించారు. లయన్స్‌క్లబ్ చేపట్టే పథకాలు ప్రభుత్వం 50 శాతం మాచింగ్ గ్రాంటుగా ఇస్తుందని తమధ్య ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డి వారి ఇచ్చారని ఆయన తెలియజేశారు. కొత్త పథకాలను చేపట్టడమేగాక, ప్రభుత్వంగాని ఇతర సేవా సంస్థలు గాని అమలుజరుపుతున్న పథకాలు పూర్తి అవడానికి కూడా తోడ్పడా నని శ్రీ భాస్కరరెడ్డి లయన్స్‌కు సలహా ఇచ్చారు. లయన్స్‌సంస్థల పట్ల మమకారం ఉండేందుకు ముఖ్యమంత్రికి ఆయన కృతజ్ఞత తెలిపాలు. విజయనగరం లయన్స్ క్లబ్బు అధ్యక్షుడు శ్రీ డి. సత్యమూర్తి అధ్యక్షత వహించారు.

శ్రీ డి. ఎస్. సత్యనారాయణ ముఖ్య అతిథిని పరిచయం చేశారు. శ్రీ తిరువతాజా కొత్తగా 18 మందిని లయన్స్‌లో సభ్యులుగా చేర్చుకున్నారు. శ్రీ ఎస్. వి. రమణ మూర్తి వందనసమర్పణ జేశారు. వరా వేతలో డిప్యూటీ జిల్లాగవర్నర్ శ్రీ విశ్వనాథం, కాబినెట్ కార్యదర్శి శ్రీ వీరభద్రరావు, జె. ఎస్. ఆర్. కృష్ణారావు, పి. ఎస్. పి. రాజు, పి. వి. లింగయ్య, ఎం. సి. జగన్నాథరావు ప్రసంగించారు.

లైబ్రరీ భవనాలకు రు. 36 లక్షలు

శ్రీకాకుళం, డిసెంబరు 10: రాష్ట్రంలో 9 పబ్లిక్ లైబ్రరీ భవనాల నిర్మాణానికి రు 36 లక్షలు ప్రభుత్వం కేటాయించిందని, 5 పాత భవనాల నిర్మాణానికి ఇంకా స్థలం నిర్ణయించబడలేదని, పుస్తకాల కొనుగోలుకు రు 4 లక్షలు మంజూరు చేయబడిందని ఆ శాఖామంత్రి శ్రీమతి రోదామస్త్రీ తెలియజేశారు.

స్థానిక లైబ్రరీలో జరిగిన సభలో ఆమె ప్రసంగించారు. సంస్థ అధ్యక్షుడు శ్రీ జి. పల్లిభార్గవ స్వాగతం పలికారు.

శ్రీ సమాజంలో జరిగిన సభలో మంత్రి ప్రసంగించారు. ఎం. ఎల్. సి. శ్రీ సి. హెచ్. శ్యామలరావు సమాజం కృషిని ప్రశంసించారు. పొందుఖాదీకేంద్రాన్ని మంత్రి సందర్శించారు. బాలికా పట్టాలకు రు 7800ల ఆర్థిక సహాయాన్ని మంత్రి అందజేశారు.

ఆర్. డి. వో. శ్రీ టి. జనార్దనరావు, జిల్లా స్త్రీ సంక్షేమ అధికారి శ్రీమతి బి. వెంకాయమ్మ, అసిస్టెంట్ డైరెక్టరు శ్రీ జానకిరామయ్య ప్రభృతులు మంత్రి ఎట సత్యటించారు.

"వెంకటగిరిలో లయన్సు క్లబ్బు ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షలు"

వెంకటగిరి, డిశంబరు 10: నెల్లూరుజిల్లా వెంకటగిరిలో స్థానిక లయన్సు క్లబ్బు ఆధ్వర్యంలో ప్రముఖ వైద్య నిపుణుల మధ్య సూదనశాస్త్రి, శ్రీ కొండయ్యవాలర్, సి. ఆర్. రెడ్డి, శ్రీమతి డాక్టరు ఇందిర, శ్రీ ఎ. హరి శ్చంద్రరావు, శ్రీనివాసరావు, టి. ఎస్. ఆర్. ఆంజనేయులు, శ్రీ అశోక్‌కుమార్, స్వర్ణ లతపాల్గొన్నారు. సుమారు 3000 మందికి ఉచితంగా ఆరోగ్యపరీక్షలు చేసి వ్యాధిగ్రస్తులకు వివారణోపాయంను సూచించారు.

పరీక్ష కార్యక్రమము ముగిసిన తర్వాత ఏర్పాటు చేయబడిన సభకు నెల్లూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టరు శ్రీ భాస్కర రావు మర్లి అతిథిగా పాల్గొన్నారు. లయన్సు క్లబ్బు అధ్యక్షులు శ్రీ వి. రామారావు అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు భ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ఉద్యోగ ప్రకటన

హరిజనకులమునకు చెందిన అభ్యర్థులు ఏదైనా పోలీసు కానిస్టేబుల్, నగర పోలీసు ఉద్యోగముల కొరకు ఈ దిగువ సంతకముదారు దరఖాస్తులు కోరనైనది. ఉద్యోగమునకు తగిన అర్హతలు దిగువ సూచింపబడినవి

వయస్సు: 18 సం.లు, 34 సం.లు మధ్య వయస్సు.

ఎత్తు : 167.6 సెం. మీ.

ఛాతి: 81.3 నుండి 86.3 సెం. మీ.

విద్యార్హతలు : V IIవ తరగతి ఆపైన.

అభ్యర్థులు, దరఖాస్తులు పైపు చేసినన్నా విద్యా అర్హతలు మరియు కులము యొక్క రుజువులతో నవా 28—12—78 శనివారమునాడు ఉదయము 9గం లకు లోపిగువ నుదటిపారించిన కార్యాలయము వద్ద హాజరు అవ్వవలయును.

డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీసు,
సి. ఎ. ఆర్. హెడ్ క్వార్టర్స్,
పేట్లా బురుజు, హైదరాబాదు.

DGIPR No. 1059/Advt/78

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ హెల్త్ సర్వీసెస్
నోటిఫికేషన్

ఆంధ్రప్రదేశ్ మెడికల్ హెల్త్ సర్వీసెస్ నందు ఏప్రిల్ అనుపాలు వర్షన్స్ మరియు హెల్త్ అసిస్టెంట్ ఉద్యోగాలకు ఎ. పి. పి. ఎస్. సి. 1977 చే ఎన్నిక కాబడిన అభ్యర్థులు కొందరు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ హెల్త్ సర్వీసెస్, ఆంధ్ర. హైదరాబాదు వారి నుండి పోస్టింగ్ ఉత్తర్వులు అందక ముందే లేదా పోస్టింగ్ ఉత్తర్వులు అందిన నిమ్నట ఉద్యోగంలో చేరుటానికి కొన్ని అనివార్య కారణాల మూలంగా వ్యక్తి కావలెనని కోరియున్నారు.

పైన చెప్పబడిన దానికి సంబంధించిన అభ్యర్థులందరు, ఇప్పుడు ఉద్యోగంలో వెంటనే చేరేస్థితిలో నున్నయెడల డైరెక్టర్ ఆఫ్ మెడికల్ హెల్త్ సర్వీసెస్ సుల్తాన్ బజార్, హైదరాబాదు వారికి వ్రాసి కొత్త పోస్టింగ్ ఉత్తర్వులు పొందవచ్చును.

ఇంతకుముందు కొందరు అభ్యర్థులకు ఉత్తర్వులు పంపినప్పటికి అవి పరిష్కారమైనవారు కాలేదని వారను వచ్చి యున్నది. కనుక, ఇంతవరకు పోస్టింగ్ ఉత్తర్వులు పొందనటువంటి అభ్యర్థులు కూడ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ హెల్త్ సర్వీసెస్, ఆంధ్ర హైదరాబాదు వారికి వ్రాసి పోస్టింగ్ ఆర్డరు పొందవచ్చును.

(సం) ఎస్. ఎస్. మాథుర్,
డైరెక్టర్ ఆఫ్ మెడికల్ హెల్త్ సర్వీసెస్.

DGIPR No. 1060/Advt/78

సైదాపురం వద్ద కారు ప్రమాదంలో బాలుని దుర్మరణం

వెంకటగిరి, డిసెంబరు 10: నెల్లూరుజిల్లా రాపూరుతాలూకా—సైదాపురం వద్ద చింతగుంట సీనయ్య అనే 6 సంవత్సరముల బాలుడు నడిగా వచ్చుచున్న కారుక్రింద తొక్కబడి అప్పటికప్పుడే మరణించడం జరిగింది. ఈ సంఘటన జరిగిన వెంటనే మరణించిన బాలుని చూచి కారును ప్రమాదస్థలంవద్ద వదలి కారు డ్రయివరు శ్రీ షేక్ బాదర్‌భాషా పరారు చిత్రగించారు. కాని తనంతటతానే 3వ తేదీన సైదాపురం పోలీసు స్టేషన్‌లో హాజరయ్యారు డ్రయివరును పోలీసువారు అదుపులోనికి తీసుకొని వచ్చి దర్యాప్తు ప్రారంభించారు.

విశాఖపట్నంలో నౌకా వారోత్సవాలు

విశాఖపట్నం, డిసెంబరు 10. డిసెంబరు ఒకటవతేదీన ప్రారంభమైన నౌకా వారోత్సవం ఈ వెల ముగిసింది. నౌకా మేళాను 20 వేల మంది తిలకించారని పత్రికా విలేకరుల గోష్ఠిలో వైస్‌అడ్మిరల్ సుంకర్ చెప్పారు. ప్రజలను నావికులను సన్నిహితం చేయడానికి ఈ కార్యక్రమం ఏర్పాటుయిందన్నారు. వివిధ కార్యక్రమాలను సూత్రంగా ఈ మేలా ద్వారా తెలియజేయడం జరిగింది.

నిన్న "నౌకా బాల్" కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అందాల ప్రదర్శన పోటీ ఉంటుంది. వివిధములయిన పోటీలు ఉంటాయి. అందాల పోటీలో నెగ్గిన స్త్రీని ఆమె భర్తను సింగపూర్ లేదా కుకునెళ్ళి తీసుకు వస్తారు. అక్కడ డ్రామా గెలిచిన వారికి అవార్డు కూడా తీసుకువెళ్లి తీసుకు వస్తారు. [స్వ.వి]

—:o:—

కావలి తాలూకాలో ఇండ్ల స్థలాల పంపిణీ

కావలి, డిసెంబరు 10 : కావలి తాలూకాలో బలహీన వర్గాలకు ఇండ్ల స్థలాల పంపిణీ త్వరితగతిని జరుగుతున్నది. 1975 76 సం.లకు పూర్వం 1293 మందికి 82 ఎకరములలో ఇండ్ల స్థలాలు చూపించబడినవి. తదుపరి 1976—77 సం. నుండి 1978 సెప్టెంబరువరకు 6119 మందికి ఇండ్ల స్థలాలను ప్రభుత్వం పంపిణీ చేసింది. ఇందులో 27 గ్రామాలలో అక్విజిషన్ ద్వారా 1753 మంది హరిజనులు, 207 గిరిజనులు, 339 మంది వెనుకబడిన కులాల వారికి, ప్రభుత్వ భూములను పట్టాలకివ్వడం ద్వారా 57 గ్రామాలలో 2469 మంది హరిజనులకు, 552 మంది గిరిజనులకు, 689 మంది వెనుకబడిన కులాల వారికి భూదంస్కరణల ద్వారా లభించిన మిగులు భూమిని ఇవ్వడంద్వారా 4 గ్రామాలలో 21 మంది హరిజనులకు 28 మంది గిరిజనులకు, 61 మంది వెనుకబడిన కులాల వారికి, ఇతరులు ఇద్దరకు ఇండ్ల స్థలాల పంపకం జరిగింది. అదనంగా ప్రైవేటు స్థలములలో ఇండ్లు కట్టుకొని స్థిర నివాసము ఏర్పాటు చేసుకొనిన 143 హరిజన కుటుంబములకు 4 గ్రామాలలో పట్టాలు లభించినవి.



విలూరులో రు. 15 లక్షలు ఖర్చుతో నిర్మించిన బస్ స్టేషన్ సముదాయానికి గవర్నర్ శ్రీ కె. సి అబ్రహాం 9వ తేదీన ప్రారంభోత్సవం జరిపారు.

"ప్రధాని దగ్గర నా రాజీనామా లేదు లేదు": పెర్నాండెజ్

లండన్, డిసెంబరు 10 జనతా నాయకత్వంలో వ్యక్తిత్వాల ఆశల, ఏర్పాటుల సంఘర్షణ గురించి తాము విచారించడంలేదని, అయితే నాయకులందరమూ కలసి మెలసి వుండి, కొన్ని పద్ధతులను అవలంబించడం ముఖ్యమని భారత పరిశ్రమల మంత్రి శ్రీ జార్జి ఫెర్నాండెజ్ ఇక్కడ చెప్పారు

శ్రీ ఫెర్నాండెజ్ మొన్న రాత్రి ఇక్కడ ఒక పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ జనతా ప్రభుత్వం ఉత్తమ నాయకత్వం క్రింద వున్నదని కార్యాచరణలో మరింత చురుకుదనం, ప్రభుత్వ విధానాల, కార్యక్రమాల అమలులో మరి కొంత వేగం అవసరమని తాను భావిస్తున్నానని అన్నారు.

మంత్రివర్గంనుంచి శ్రీ ఫెర్నాండెజ్ రాజీనామా చేసిన వార్తల గురించి విలేకరులు అడిగిన ప్రశ్నకు శ్రీ ఫెర్నాండెజ్ కప్పదాటు సమాధానాలు ఇచ్చారు ప్రధానమంత్రి చేతుల్లో నా రాజీనామా లేకుండన్న విషయాన్ని నేను స్పష్టంగా చెప్పకనిస్తున్నాను." అని ఆయన అన్నారు. యిటీవల కాలంలో ఏ సమయంలోనయినా ఆయన రాజీనామా చేశారేమోతెలుసుకోదానికి విలేకరులు విపరీతంగా చేశారు.

మంత్రివర్గంలో తిరిగి చేరరాదన్న శ్రీ చరణ్‌సింగ్ నిర్ణయం గురించి అడుగగా రాజకీయాలలో చివరి మాట అనేది లేదని శ్రీ చరణ్‌సింగ్ ప్రభుత్వంలోకి తిరిగివస్తారని కొద్ది రోజుల క్రితం తనకు చెప్పబడిందని, ఇది శుభవార్తగా తాను భావించానని ప్రభుత్వంలో శ్రీ చరణ్‌సింగ్ వుండడం వల్ల అటు పార్టీకి, ఇటు ప్రభుత్వం బలపడగలదని తాను విశ్వసిస్తున్నానని ఆయన తెలిపారు.

జనతా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భారతదేశ ఆర్థిక వ్యవస్థలో వేగం జరిగిన పురోగతి గురించి ఆయన వివరించారు. పారిశ్రామికాభివృద్ధి 3—5 శాతం నుంచి ఎనిమిది శాతానికి పెరిగిందని, భారత తూర్పు ప్రాంతంలో ఘోరమయిన వరదలు సంభవించినప్పటికీ, ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఈ స్థాయి కొనసాగుతోందని ఆయన చెప్పారు. రాబోవు కొద్ది మాసాలలో ఈ కృషిని మెరుగు పరచగలమని ప్రభుత్వం లక్ష్యిస్తున్నదని ఆయన అన్నారు

రైపోరీ వెడుతూ శ్రీ ఫెర్నాండెజ్ ఇక్కడ ఆగారు. బ్రిటిష్ విదేశీ లభివృద్ధి వ్యవహారాల శాఖామంత్రి శ్రీమతి జానెట్ హార్ట్‌తో ఆయన నిన్న చర్చలు జరిపారు

మంగళూరులో ఉక్కు కర్మాగారం నిర్మాణంలో బ్రిటన్ సహాయం లభించే అవకాశం వున్నదని శ్రీ ఫెర్నాండెజ్ సూచన ప్రాయంగా తెలియజేశారు. వరదీప్, విశాఖపట్నాలలో రష్యా, పశ్చిమ జర్మనీల సహకారంతో ఉక్కు మిల్లుల నిర్మాణం జరుగుతుందని చేసిన గురించి సంప్రతింపులు జరుగుతున్నాయని ఆయన చెప్పారు బ్రిటిష్ ఉక్కు వ్యవహారాల ప్రతినిధి వర్గం ఒకటి వచ్చే వారంలో భారత్‌కు సందర్శిస్తోంది.

ఏలూరు కృష్ణాడాల్వకు రెండో పంటకు నీరు విడుదలకు విజ్ఞప్తి

హైదరాబాదు, డిసెంబరు10 ఏలూరు రాలూకా పిసెస్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మూరె వెంకటనారాయణను వ్యవసాయ మంత్రి డాక్టర్ మర్రిచెన్నారెడ్డికి సచివాలయంలో సమర్పించిన ఒక విజ్ఞప్తి పత్రాన్ని సమర్పిస్తూ ఏలూరు కృష్ణాకాల్వ క్రింద రెండోపంటకు నీరు వదలటానికి ఉత్తర్వులు వెంటనే జారీ చేయాలని కోరారు. ఆయన ఇలా విన్నవించారు -

"గత ఆగస్టులో ఎర్రటి, వరదల వలన సర్వస్వం కోల్పోయిన ఏలూరు కృష్ణా కాల్వ ఆయకట్టుదారులకు, కౌలుదారైతులకు గత నెలలో రెండో పంట పండించుటకు తమను అభ్యర్థించారు తాము వ్యవసాయ శాఖ సంఘాన్ని విలువించి నిర్ణయించవలసిందిగా అదేశించారు మంత్రివర్గం ఉపసంఘం వారు నవంబరు 23న సమావేశమై ఏలూరు కృష్ణా కాల్వ క్రింద రెండవ పంటకు, ఏలూరు రాలూకా ప్రజలు త్రాగటకు మంచినీటి వసతికై కాల్వ 1979 మార్చి 31 దాక నీరు విడదల చేయుటకు ఏకగ్రీవంగా సిఫార్సుచేశారని సూచనలు తెలిసింది అందువల్ల రైతులు కొన్ని పంటల యకరాలలో విత్తనాలు నాటుకొన్నారు కానీ ప్రభుత్వ ఉత్తర్వులు రేపన్న కారణంగా ఎదుర్కొన్న డి. అధికారులు నీరు వదులుటలేదు. కనుక తమరు దయతో వెంటనే ఉత్తర్వులు యిప్పించి ఏలూరు కృష్ణా కాలువకు నీరు విడదలచేయుంచ ప్రార్థిస్తున్నాను,"

సింహాచలం ఆలయ దొపిడి కేసులో మరొక వ్యక్తి అరెస్టు

చీరాల, డిశంబరు 10 : సింహాచలం దేవాలయం దోపిడి కేసులో స్వూవర్పురం వాస్తవ్యుడు కె డి. పరమజయసాల్ నిన్న చీరాల గ్రామ పరిసర ప్రాంతంలో అరెస్టు కాబడినాడు.

అతడు చెప్పిన సమాచారంపై రు. 25 వేల విలువగల 315 గ్రాముల బంగారం స్వాధీనపరచుకొనడమైనది. దీనితో ఈ కేసులో ఇప్పటికి పలుగురు ముద్దాయిలు అరెస్టు కాబడినారు.

రాష్ట్ర క్రైంబ్రాంచి సి. ఐ. డి విభాగం వారు ఒంగోలు, గుంటూరు పోలీసుల సహాయంతో దర్యాప్తు చురుకుగా కొనసాగిస్తున్నారు. (స్వ వి)

జాతీయ జీవిత పరిపుష్టికి రాజాజీ సేవ: రాష్ట్రపతి జోహార్లు

న్యూఢిల్లీ, డిసంబరు 10 : స్వర్గీయ చక్రవర్తి రాజగోపాలాచారి భారతమాత కన్న గొప్ప పుత్రులలో ఒకరనీ, మన కాలానికి చెందిన ప్రముఖ రాజనీతివేత్తలనీ రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి అభివర్ణించారు.

చిన్న వయస్సులోనే రాజాజీ ప్రజాసేవ, రాజకీయ చతురత, నిజాయితీలకు పేరు పొందారని, మన జాతీయ జీవితాన్ని సుసంపన్నం చేయడానికి దేశ స్వాతంత్ర్యానికి ముందు, ఆ తరువాత కూడా ఆయన గణనీయమైన కృషి జరిపారని కూడా రాష్ట్రపతి నేడు ఇక్కడ ప్రారంభం కానున్న రాజాజీ శతజయంత్యుత్సవాల సందర్భంగా పంపిన ఒక సందేశంలో జోహార్లర్పించారు.

మహాత్మాగాంధి సన్నిహిత సహచరులలో రాజాజీ ఒకరు. అయినప్పటికీ కొన్ని సమయాలలో వేదాభిప్రాయం వ్యక్తం చేసే ధైర్యం రాజాజీకి ఉండేది. ఆయన మహా పండితుడైనప్పటికీ విగర్వి, స్నేహశీలి అని కూడా రాష్ట్రపతి తెలిపారు

రాజాజీ జీవితం సేవ, త్యాగం, పోరాటం సమతులతో కూడిన విశిష్టమైన జీవితమనీ, ఆయన నీతి ఎరుగని స్వాతంత్ర్య యోధుడనీ, ఉపరాష్ట్రపతి శ్రీ బి. డి. జత్తి తమ సందేశంలో వివరించారు.

భారతదేశం చిట్టచివరి బ్రిటిష్ గవర్నరు జనరల్ లార్డ్ మవుంట్‌బాటెన్ ఒక సందేశం పంపుతూ, బ్రిటన్‌లో రాజాజీ శతవార్షికోత్సవ సంస్మరణకి ఆర్య కుటుగా ఉండవలసిందని తమను కోరి నందుకు అనందిస్తున్నానని, రాజాజీ పట్ల భారతదేశంలోనే కాక, బ్రిటన్ అంతటా కూడా గౌరవభావం కలదనీ అన్నారు.

రైతులకు నువాక్రాన్ సప్లయి

గుంటూరు, డిసెంబరు 10 : గుంటూరు, మంగళగిరి, పెదకాకాని, కాజా, పెదవడ్లపూడి, ముట్లూరు, గొట్టిపాడు, అరగాణి, పల్లపాడు, పెదనందిపాడు, చేబ్రోలు, అమరావతి, తాడికొండ, పామ్నూరు, తుళ్ళూరు పెదపరిమి, పెదకూరపాడు, అచ్చంపేట, మేడికొండూరు, నత్తచవల్లి, బ్రాహ్మణపల్లి, పిడుగు రాళ్లు, దాచేపల్లి, గురజాల, కారంపూడి, నర్సరావుపేట, మాచర్ల, చిలకలూరిపేట, విమర్కొండ, యడ్లపాడు కేంద్రములలో రైతులకు "నువాక్రాన్" మందును సేవా డీలర్లద్వారా సప్లయి చేసేందుకు ఏర్పాట్లు జరిగినట్లు వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్ తెలియజేశారు. నత్తి పంటకు ఈ పురుగు మందు చాలా ముఖ్యము.

శ్రీ బాపు స్వదేశానికి రాక

మద్రాసు, డిశంబరు 10: ప్రముఖ సినీ దర్శకుడు శ్రీ బాపు తమ విదేశ పర్యటనను ముగించుకుని నేడు స్వదేశానికి వస్తున్నారు. శ్రీ బాపు దర్శకత్వం వహించిన సీతాకల్యాణం చిత్రాన్ని యిటీవల పారిస్, లండన్ అంతర్జాతీయ చలనచిత్రోత్సవాల్లో ప్రదర్శించారు. అక్కడి ప్రేక్షకులు ఆ చిత్రాన్ని ప్రశంసించారు. ఈ సందర్భంగానే శ్రీ బాపు ఆ మహాకావ్యాన్ని సందర్శించారు. ఆ చిత్రాన్ని వ్యాపారరీత్యా కూడా అమెరికా, బ్రిటన్‌లలో ప్రదర్శించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. లండన్‌లో శ్రీ బాపు చిత్రకళా ప్రదర్శనం జరిగింది. అంతర్జాతీయ చలనచిత్రోత్సవం జరిగిన నేషనల్ ఫిల్మ్ థియేటర్‌లోనే జరిగిన ఈ ప్రదర్శనలోని మూడు వేళా చిత్రాలకి అక్కడి అభిమానులు ఆరు వందల పౌనులకు కొనుగోలు చేయడం ఒక విశేషం.

తల్లాడ, వైరాలలో కొత్త బస్ స్టాండ్‌లు: ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం

ఖమ్మం, డిశంబరు 10 : ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి తల్లాడ, వైరాలలో ఆర్ టి సి. బస్సుస్టాండ్‌లను 7వతేది ఉదయం శంకుస్థాపన చేశారు.

వెంకటాయపాలెం వద్ద సాగర్ ఎడమ కాల్వ డిస్ కట్‌ను ఆయన సందర్శించారు.

ఆ తర్వాత ఖమ్మంలో పారిశ్రామిక వాడలో కొన్ని కొత్త పరిశ్రమలకు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు.

ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ: ప్రజలకు గవర్నర్ ఉద్బోధ

(స్వకీయ విలేఖరి)

ఏలూరు, డిశంబరు 10 .ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించడంలో పన్నుల చెల్లించే వారి బాధ్యత ఎంతగానో ఉన్న విషయాన్ని ప్రజలు నిర్లక్ష్యం చెయ్యడమో, లేక మరచిపోవడమో జరుగుతున్నదని, యిటీవల జరుగుతున్న విధ్వంసక సంఘటనలను చూస్తే స్పష్టమగుచున్నదని రాష్ట్ర గవర్నరు శ్రీ కె. సి. అబ్రహాం అభిప్రాయపడ్డారు.

నిన్న సాయంత్రం ఇక్కడ సుమారు రు. పదిహేనువేల లక్షల వ్యయంతో నిర్మించబడిన ఆర్. టి. సి. బస్‌స్టేషన్ కాంప్లెక్స్‌కు ప్రారంభోత్సవం చేస్తూ గవర్నరు, ప్రజల కోసతాపాలకే రోడ్డు రవాణా సంస్థ బస్సులు లక్ష్యం కావడం విచారం కలిగిస్తుందని అన్నారు. ఈ దృష్టి ధాన్ని ప్రజలు మార్చుకుని బస్సులను రక్షించవలసిన తరుణం ఆసన్నమయిందని ఆయన అన్నారు. ఇది జరగనివాడు ఇప్పుడున్న పరిస్థితులను మెరుగుపరచడం సాధ్యంకాదని, అందువల్ల బస్సులను రక్షించడంతో, తద్వారా భారీ నష్టాలు కలుగకుండా కాపాడడంలో సహకరించవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను అని గవర్నరు విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి శ్రీ ఎ. వెంకటరెడ్డి ప్రసంగిస్తూ రాష్ట్రంలో ముఖ్యంగా గ్రామ ప్రాంతాలలో రోడ్లు, చిన్న వంతెనలు నిర్మించడానికి బస్సులు కొనడానికి ప్రభుత్వం ఒక పథకాన్ని పరిశీలిస్తున్నదని, ఈ నిమిత్తం ప్రభుత్వం వద్ద రు. 2 కోట్ల ఉన్నవని, అది చాలని పక్షంలో ఇంకా ఎక్కువ సొమ్ము ప్రభుత్వం భరించడమో, లేదా బ్యాంకుల నుండి బుణాలుగా సేకరించడమో జరుగుతుందని అన్నారు.

రాష్ట్ర రవాణా సంస్థ చైర్మన్ శ్రీ పి. నరసింగరావు పథకు ఉద్దేశ్యత వహిస్తూ, ఈ సంస్థ ఈ ఏడాది 1500 బస్సులు కొత్తగా కొన్నదని, మొత్తం ఉన్న 5,500 బస్సులలో ఒక శాతం బస్సులకు రిపేరు రావడం సహజమన్నారు. అందుచేత మొత్తం బస్సులన్నీ చెడిపోయినవడం న్యాయం కాదన్నారు. ప్రభుత్వం తమ సంస్థ మండి ఛార్జీల రూపంలో ఏటా రు. మూడువేల కోట్లు తీసికొని, మళ్లీ రవాణా సంస్థ అభివృద్ధికి వెచ్చిస్తున్నదన్నారు.

చింతలపూడి ఎం. ఎల్. ఏ. శ్రీ గడ్డె వెంకటేశ్వరరావు ప్రసంగిస్తూ ఆర్. టి. సి. బస్సు అయినా బయలుదేరితే, తిరిగి రావడం కష్టమని వ్యాఖ్యానిస్తూ, ఈ దుస్థితి మారి, అందరికీ బస్ సౌకర్యం కల్పించాలన్నారు.

తొలుత కార్పొరేషన్ ఆక్టింగ్ జనరల్ మేనేజర్ శ్రీ ఎం. పి. వి. అనంత స్వాగత వక్తృత్వం సమర్పించారు. విజయవాడ ఏరియా మేనేజర్ శ్రీ ఎం. వి. రమణయ్య అధ్వర్యంలో ఏలూరు డిప్యూటీ ఏరియా మేనేజర్ శ్రీ ఎస్. వెంకటనారాయణ పర్యవేక్షణలో, ఆర్. టి. సి. జిల్లా మేనేజర్ శ్రీ పల్లంరాజు భారీయెత్తున ప్రారంభోత్సవ ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆర్. టి. సి. సిబ్బందిచే కురుక్షేత్రం వాటకం ప్రదర్శించబడింది.

అవగాహనద్వారా గిరిజనుల పరిస్థితి మెరుగుదల: శ్రీ మొరార్జీ

న్యూఢిల్లీ, డిసెంబరు 10: మానవభవులిక మనస్తత్వ పరిశోధనకు భారత్‌లో తగినంతగా అవకాశం, వస్తు విశేషం కలదని, మానవ భవులిక మనస్తత్వ శాస్త్రజ్ఞులకు స్వాగతం చెపుతూ ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ అన్నారు.

72 దేశాలకు చెందిన దాదాపు రెండు వేల మంది ప్రతినిధులు ఇక్కడ జరుగుతున్న అంతర్జాతీయ సదస్సుకు హాజరవుతున్నారు.

ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ దీనికి ప్రారంభోత్సవం చేశారు.

అభివృద్ధి చెందుతున్న దేశంలో ఈ సమావేశం జరుపడం మొదటి సారి అని కేంద్ర విద్యామంత్రి డా. పి సి మండల్ అన్నారు

మానవ సంబంధమైన అధ్యయనాన్ని ప్రశంసిస్తూ ఈఅధ్యయనం ప్రమాణాన్ని పెంచేదిగా ఉండాలని, అయితే అంత తేలికగా సాధ్యమయేది కాదని అయితేసాధించగలిగినదిని ప్రధాని అన్నారు.

గిరిజనులలోను వారి కార్యకలాపాలలోను 20 సంవత్సరాలుగా తమకు గల పరిచయాన్ని శ్రీ దేశాయ్ వివరించారు.

గిరిజనులకు అడవి జంతువులు అంటే భయం లేదు వారు చాల ధైర్యం గలవారు. వాటిని ధైర్యంగా ఎదుర్కొంటారు. అయితే వారికి నాగరికులు అని చెప్పుకునే వారిని చూస్తే భయం ఏర్పడి వారిని అప్రయోజనాలకు దోచుకున్నారు. గిరిజనులకు కృత్రిమంగా వ్యవహరించడం తెలియదు అని ప్రధాని వివరించారు.

గిరిజనులు యితరులు తమ స్వప్రయోజనానికి దోచుకోకుండా అవగాహన ద్వారా సాధ్యం చేయవచ్చు. నన్నారు.

షాపు గుమస్తాలచట్టం నుండి ఆసుపత్రులకు మినహాయింపు
—డాక్టర్ మోహనరావు విజ్ఞప్తి

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాదు, డిసెంబరు10 అదనపు వైద్యులు వారి అనుత్రులకు షాపు గుమస్తాల చట్టం వర్తించకుండా ప్రభుత్వం తక్షణం [illegible] కలిగిన వైద్య ఎం. [illegible] డా. డి. ఏ మోహనరావు ప్రకటించారు.

హాస్పిటల్‌లో 64 సెక్షన్ క్రింద ఫ్రీగా [illegible] పుచ్చుకుని, దాన్ని తాత్కాలికంగా పరిష్కరించేయాలని అయన కోరారు. [illegible] డాక్టర్లందరూ ప్రభుత్వానికి, [illegible] కార్మిక మంత్రికి, వైద్య మంత్రికి విజ్ఞప్తులు పంపాలని విన్నవించారు.

ముఖ్యమంత్రి షష్టిపూర్తి సన్నాహాలు

ఆపరేషన్ థియేటర్ [illegible] ఆంధ్రప్రదేశ్ శాఖ గౌరవ కార్యదర్శి డాక్టర్ డి. ఏ మోహనరావు రాష్ట్రంలోని డాక్టర్లకు ఒక విజ్ఞప్తి చేస్తూ, జనవరి 13న జరిగే ముఖ్యమంత్రి షష్టిపూర్తి ఉత్సవంలో అందరు పాల్గొనాలనీ, సేవకు తగిన విధంగా గౌరవించాలనీ కోరారు

డాక్టర్ ఎస్ ఎస్ సాహుగారి అధ్యక్షతన 21 [illegible] సమావేశం అయ్యారు. [illegible] మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్, [illegible] వైద్య సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు డాక్టర్ చెన్నారెడ్డి సింధ్రాదాలు ఐ ఎం ఎ. రాష్ట్ర అధ్యక్షులు అయిన పెద్ద స్మారకోపన్యాసం ఏర్పాటు నిలువెత్తు విగ్రహాన్ని ఉస్మానియా వైద్య కళాశాలలో స్థాపించడం, షష్టి పూర్తి సందర్భ ప్రచురణ చెయ్యవలసి వుంటుందని, సలహా ఇచ్చారు. తమ సంఘంలో ఎక్కువైన సేవ చేసిన వారిని తగు విధంగా గౌరవించాలని డాక్టర్ల విధి లేదీ, కనీసం పదిమంది [illegible] చెప్పుకున్నారు ఐ ఎం. ఏ కార్యాలయం, [illegible] విశాఖ ఏపంటి డాక్టర్ మోహనరావు పనిచేశారు.

వ్యవసాయ మార్కెటు కమిటి - రేపల్లె
టెండరు నోటీసు [2వ సారి]

ఆర్. సి నెం- 696/78 (ఎ) తేది 28-11-78

ఈ క్రింద పదహారించిన పనులకు సీలువేసిన టెండర్లు రేపల్లె వ్యవసాయ మార్కెటుకమిటి కార్యాలయమునందు పబ్లిక్‌వర్క్స్ డిపార్టుమెంటు, రహదారుల మరియు భవనములశాఖ, జిల్లా పరిషత్, పబ్లిక్‌హెల్త్‌డిపార్టుమెంటు బాబితాల్లో చూపారుబడిన కంట్రాక్టర్ల వద్దనుండి 27—12—78తేదీ సాయంత్రము 3 గంటలకు సెక్రటరీ అగ్రికల్చరల్ మార్కెట్టుకమిటీ, రేపల్లెగారిచే స్వీకరింపబడి అదే రోజు సాయంత్రము 4గంటలకు సదరు టెండర్లు అప్పుడుహాజరై యున్న టెండరుదార్లు లేక వారిప్రతినిధుల సమక్షమున తెరువబడును.

వరుస నెం.	పని వివరము	కంట్రాక్టు మొత్తము	ధరావత్తు సొమ్ము	టెండరు పెడ్యూలుఖరీదు	సేల్సు టాక్సు	పనిచేయు కాలము	కాంట్రాక్టు తరహా
		రూ.	రూ.	రూ.పై	రూ.పై		
1.	రేపల్లె వ్యవసాయ మార్కెటుయార్డు నందు కవర్డు ఆక్షన్ ప్లాట్‌ఫారంనెం 32m x 12m నిర్మించుట.	30,000	750			3 నెలలు	ఎల్ ఎస్.
2.	రేపల్లె వ్యవసాయ మార్కెటుయార్డు నందు కవర్డుఆక్షన్ ప్లాట్‌ఫారంనెం I 32m x 12m నిర్మించుట.	30,000	750			3 నెలలు	ఎల్ ఎస్.
3.	రేపల్లె వ్యవసాయ మార్కెటుయార్డు నందు కవర్డుతూకపుశాల 75' x 30' నిర్మించుట.	21,000	525	90—00	3—60	3 నెలలు	ఎల్.ఎస్.
4.	రేపల్లె వ్యవసాయ మార్కెట్టుయార్డు నందు 10'—0 వ్యాసము (డయామీటరు)లో బావి నిర్మించుట.	11,000	275			2 నెలలు	2—2
5.	రేపల్లె వ్యవసాయ మార్కెటుయార్డు నందు రైతు విశ్రాంతి భవనము 45' x 35' నిర్మించుట.	54,000	1350			4 నెలలు	ఎల్.ఎస్
6.	రేపల్లె వ్యవసాయ మార్కెట్‌యార్డు నందు ఎత్తువుంపెద్దు 50' x 20' నిర్మించుట	25,000	625	80.00	3 20	3 నెలలు	ఎల్.ఎస్.
7.	రేపల్లె వ్యవసాయ మార్కెటుయార్డు నందు సెప్టిక్ ట్యాంకులు 2, యూరినల్స్4నిర్మించుట20' x 10'	13,000	325			2 నెలలు	2—2

1. టెండరు పెడ్యూళ్ళు వాటి నిబంధనలు పొందగోరువారు పైన తెలిపిన టెండరు పెడ్యూలు ఖరీదును వ్యవసాయమార్కెటు కమిటి, రేపల్లెకార్యాలయములో చెల్లించవలసిదను, పైనతెలిపిన టెండరుపెడ్యూలుఖరీదువకు సేల్సుటాక్సు బ్యాంకుగారంటీ, చెక్కు మొదలగునవి చెల్లించవలసిదను దరఖాస్తులను 26—12—78 తేదీవాటికి కార్యాలయమునకు దాఖలుచేయవలయును. ఆతేది దరువాత దరఖాస్తులు అంగీకరింపబడవు

2. సదరు దరఖాస్తుదారులకు టెండరుపెడ్యూళ్ళు వాటినిబంధనలు 21—12—78 తేదీ నుండి 23—12—78 వరకు ఈ కార్యాలయము పనివేళు వేళలయందు అమ్మబడును

3. టెండరు పెడ్యూలు పోస్టుద్వారా పంపబడవు.

4. సదరు టెండరులకు ధరావత్తుసొమ్ము 26—12—78 ఉదయం 12గంటలకు సదరుహాజరుమున కమిటికార్యాలయమునందు చెల్లించవలసిదనులేక అదేరోజుసెక్రటరీ, అగ్రికల్చరల్ మార్కెట్టుకమిటీ, రేపల్లెవారిపేరున బ్యాంకుడ్రాఫ్ తీసుకొని టెండరుపెట్టవలయును.

ఇతర వివరములు మార్కెటుకమిటి కార్యాలయము పనివేళు వేళలయందు తెలుసుకొనవచ్చును.

పి వి జి కృష్ణమూర్తి,
అధ్యక్షుడు,
వ్యవసాయ మార్కెట్ కమిటి, రేపల్లె.

వి. వి. నరసింహమ్,
కార్యదర్శి,
వ్యవసాయ మార్కెటు కమిటి, రేపల్లె

1979వ సంవత్సరం ప్రతి ఉదయం ఆనందంగా గడపండి

యు.పి. స్టేట్ లాటరీ టిక్కెట్లు కొనండి
గొప్ప మొదటి బహుమతి గెలవండి

13,00,000

పదమూడు లక్షల రూపాయలు
రెండవ బహుమతి
రు. 1,30 000
వేలాది ఇతర ఆకర్షణీయమైన బహుమతులు

ప్రతి 100 టిక్కెట్లపై ఒక బహుమతి గ్యారంటీ

టిక్కెట్ ఖరీదు రు. 2/

4 ఆకర్షణీయమైన మిని డ్రాలు
మెయిన్ డ్రా: 5-2-1979

మీ ప్రాంతంలో మా ప్రతినిధి:
మెస్సర్స్ రైజింగ్ లాటరీ సెంటర్
124, పార్క్ లేన్, సికింద్రాబాద్

యు.పి స్టేట్ లాటరి
ఎస్ కె బిల్డింగ్, ఎ ఎస్ సెన్సర్ స్క్వేర్, హైదరాబాద్ & డైరెక్టర్ ఆఫ్ స్టేట్ లాటరీస్, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వము.

శుక్రగ్రహ వాతావరణంపై తొలి వివరాలు లభ్యం

వాషింగ్టన్, డిశంబరు 10 : శుక్రగ్రహం చుట్టూ ఉన్న వాతావరణాన్ని గురించి అందిన తొలి రేడియో సంకేతాలు అమెరికన్ శాస్త్రవేత్తలకు విస్మయం ఎంతో ప్రత్యాపోందించాలు కలుగజేశాయి.

శుక్రగ్రహం చుట్టూ కుటుంబంలోని గ్రహాలన్నింటిలోకి కాంతివంతమయినది. ఇది భూమికి అత్యంత సన్నిహితంగా వున్నగ్రహం.

3 కోట్ల మైళ్ల దూరం గల శుక్రగ్రహంపై గాలి సమ్మేళనాల సహాయంలో దిగుతూ లోదనికి నౌకలు సంపిన సంకేతాలు తమకు అందినవని లోదను వ్యవహారాల పంపిన (దాసా) అధికారులు తెలియజేశారు. ఈ సంకేతాల ప్రసారం సుమారు గంట సేపు కొనసాగుతుందని భావించబడుతున్నది. ఆ తర్వాత ఈ నౌకలు శుక్రగ్రహపై పరితలంపై కూలిపోతాయి.

ప్రధానంగా సదరు నౌక గ్రహం పరిసరాలు, వాతావరణం గురించి పరిశీలించడానికి లోదనికి నౌకలను పంపడం యిదే ప్రథమం.

ఇవి మొత్తం 30 ప్రయోగాలు జరుపుతాయి. భూమిపై వాతావరణ పద్ధతికి సంబంధించి దీర్ఘకాలికంగా విషయాలు తెలుసుకోవడానికి ఈ ప్రయోగాలు తోడ్పడవచ్చు.

శుక్రగ్రహ వాతావరణం గుండా ప్రయాణించే నౌకలు, దాని ప్రభావానికి తట్టుకునేలాగ విధంగానే రూపొందించబడ్డాయి.

రాజకీయాల్లో ఎన్నడూ "నెవర్" అనకండి : మసాని

విజయవాడ, డిశంబరు 10 రాజకీయాలలో ఉన్నవాళ్లు ఏమాట అన్నప్పటికీ ఉపయోగించే పదం నెవర్ (ఎప్పటికీ కాదు) అనే ఎవరు వాడరాదు అని శ్రీ మిమిమసాని గత రాత్రి రాజాజీ శతజయంతి సందర్భంగా జరిగిన ఒక ఎందు సమావేశంలో హాస్యధోరణిలో మాట్లాడుతూ అన్నారు.

వ్యవసాయం మాట్లాడుతూ శ్రీ మసాని—రాజాజీ మొదటి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాము అయన విమర్శకులని, నెహ్రూకు అభిమానపాత్రులని, అనంతరం రాజాజీ దేశీయాంగ శాఖ మంత్రి అయినప్పుడు నెహ్రూ రాజాజీలు ఉభయులు తమకు (మసానికి) వ్యతిరేకంగా ఉండేవారని, చివరకు స్వతంత్రపార్టీ ఏర్పడడంలో తాము రాజాజీకి అత్యంత సన్నిహితులమైనామని మసాని అన్నారు.

కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ హెచ్. ఎం. పటేల్ మాట్లాడుతూ — శ్రీ మసాని ప్రస్తావించిన సంబంధాలు విధానాల ప్రాతిపదికన వడిపాయని, అయితే ఇప్పుడు మనం చూస్తున్న పార్టీ మార్పిడిలు కేవలం అవకాశవాద వ్యవహారం అని అన్నారు. అందువల్ల పార్టీల మార్పిడీ బిల్లును రూపొందించడం క్లిష్టమయిపోయిందన్నారు శ్రీ పటేల్.

అస్పృశ్యతా నివారణకు పరోక్షంగా ఏ సాంఘిక దురాచారము కేవలం చట్టాల వల్ల నివారించబడదు. ప్రజలు నీతి నియమాలకు ప్రాముఖ్యం ఇవ్వడం జరగాలి అన్నారు శ్రీ పటేల్.

వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలియచెప్పింది.



ఇండీస్, దక్షిణ మండలం జట్టుమధ్య హైదరాబాదులో శనివారంనాడు క్రికెట్ పోటీ ప్రారంభమైంది. ఆర్థిక, క్రీడలశాఖ మంత్రి శ్రీ రాజారాం దక్షిణమండలం జట్టులోపు, వెస్ట్ ఇండీస్ జట్టుతోను కరచాలనం చేస్తున్న దృశ్యం. చిత్రంలో క్రికెట్ సంఘం అధ్యక్షుడు శ్రీ జస్వగిరి ఖురేషి, కార్యదర్శి శ్రీ మాన్‌సింగ్ కూడా చూడవచ్చు.

ఆసియా క్రీడోత్సవాలు

చైనాకు 2 బంగారు పతకాలు

బ్యాంకాక్, డిసెంబరు 10: ఆసియా క్రీడల పోటీలలో చైనా పురుషుల జిమ్నాస్టిక్స్ జట్టు గత రాత్రి ప్రథమ స్థానాన్ని సాధించి బంగారు పతకాన్ని గెలుచుకున్నది. ఈ పోటీలలో మొట్ట మొదటి బంగారు పతకం సాధించిన దేశం చైనా.

రజత పతకం జపాన్‌కు లభించింది. దక్షిణ కొరియాకు కాంస్య పతకం లభించింది.

పురుషుల వ్యక్తిగతజిమ్నాస్టిక్స్ పోటీలలో చైనాకు చెందిన, కాంస్య పతకాలు లభించాయి. వ్యక్తిగత పోటీలో సంయోహాన్ ప్రథమ స్థానం సాధించడం వల్ల చైనాకు మరొక స్వర్ణ పతకం లభించింది.

పోటీల ప్రారంభం

ఆసియా క్రీడోత్సవాలకు తాయిలాండు రాజు ప్రారంభోత్సవం చేశారు. తెల్లపావురాలను ఎగుర వేశారు.

క్రీడోత్సవాల పతాకావిష్కరణ జరిగింది. స్టేడియం లోపల జనం కిటకిటలాడి పోయారు. 27 దేశాల పతాకాలు అలంకరించారు. కాగడా ఉత్సవం జరిగింది. జ్యోతిని వెలిగించారు. ఈ జ్యోతి పోటీలు ముగిసే వరకు 20 వ తేదీ వరకు వెలుగుతూ వుంటుంది.

పోటీలో పాల్గొంటున్నవారు ప్రమాణ స్వీకారం చేశారు.

భారత బృందం వారు మార్చ్‌పాస్ట్ చేసి ఎప్పుడు ప్రేక్షకులు హర్షధ్వానాలుచేశారు.

భారత త్రివర్ణ పతాక చేబూని శివనాథ్ సింగ్ బృందంకు నాయకత్వం వహించారు.

తాయిలాండు రాజు, రాణికి 21 మంది పౌరాణికులు సైనికవందనం సమర్పించారు.

ఆసియా క్రీడోత్సవంలో భారతదేశ టెన్నిస్ క్రీడాకారులు సిమెంటు కోర్టులపై ఆడవలసి ఉంది. వారు యింతవరకు దీనికి అలవాటు పడినట్టు లేదు.

తాము యీలాంటి కోర్టులపై ఆడడానికి అలవాటు పడలేదని భారతీయ క్రీడాకారులలో ఒకరు అన్నారు. డబ్లవ్‌పాల్స్ కూడా కొంత తేడాకు కారణంగా ఉన్నాయన్నారు.

పోటీల ప్రారంభం

ఆసియా క్రీడోత్సవాలకు తాయిలాండు రాజు ప్రారంభోత్సవం చేశారు. తెల్లపావురాలను ఎగుర వేశారు.

క్రీడోత్సవాల పతాకావిష్కరణ జరిగింది. స్టేడియం లోపల జనం కిటకిటలాడి పోయారు. 27 దేశాల పతాకాలు అలంకరించారు. కాగడా ఉత్సవం జరిగింది. జ్యోతిని వెలిగించారు. ఈ జ్యోతి పోటీలు ముగిసే వరకు 20 వ తేదీ వరకు వెలుగుతూ వుంటుంది.

పోటీలో పాల్గొంటున్నవారు ప్రమాణ స్వీకారం చేశారు.

భారత బృందం వారు మార్చ్‌పాస్ట్ చేసి

అథెలెట్ పోటీలో భారత్‌కు అవకాశాలు

అథెలెట్ పోటీలో భారత్‌కు పతకాలు గెలుచుకొనే అవకాశం ఎక్కువగా ఉన్నదని భారత్ అమెచ్యూర్ అథెలెటిక్ ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు శ్రీ జి. లక్ష్మణ్ చెప్పారు. ఎన్. జ్ఞానశేఖరన్, శ్రీ రామ్‌సింగ్, శివనాడీలకు మంచి అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నారు. గోపాల్‌సైనీకి కూడా మంచి అవకాశాలు ఉన్నాయి.

పామోలిన్, వేరుసెనగ నూనె ధరల పెరుగుదల

మద్రాసు, డిశంబరు 10 : వంటనూనెలు, గింజల దిగుమతులను ఎస్. టి. సి. ద్వారా నిర్వహించాలని కేంద్రం నిర్ణయించడం జరిగింపుగా ఉందని వేరుసెనగనూనె వ్యాపారులు భావించారు. అయితే, దిగుమతి ఆరంభం కాగానే ధరలు సరసమైన ప్రమాణంలో నిలకడగా ఉండే అవకాశం ఉంది. ప్రైవేటు దిగుమతిదారులు విధానంలోని ఈ మార్పులను వ్యతిరేకించినప్పటికి, వినియోగదార్లు కొందరు వ్యాపారులు ఈ చర్య సర్వసమేనని స్వాగతిస్తున్నారు. ఒ. జి. ఎల్. క్రిందమన్న వందలాదిప్రైవేటు దిగుమతిదార్లు పెద్ద ఎగుమతి సంస్థలనిధిచే ధరలకు, వారి దయా దాక్షిణ్యాలకు లోబడి ఉండవలసివస్తోంది. ఒకే ప్రభుత్వ వ్యవస్థ దిగుమతిదారుగా నిలిచిన పక్షంలో దీర్ఘకాలిక ప్రాతిపదికమీద, అంతర్జాతీయ పోటీధరలలో భారీఎత్తున సరకు కొనుగోలు వప్పందాలు చేసుకునే అవకాశం ఏర్పడుతుంది. దానివల్ల దేశీ వంటనూనెల ధరలు అదుపులో ఉండడమే గాక, సరుకు నిల్వలు తక్కువ ఉండే మాసాలలో కూడా నిరంతరంగా నూనె దిగుమతి అవుతుంటే ధరలు ఏర్పడుతుంది. ఎస్. టి. సి. కి దేశమంతా ఏకైక వ్యవస్థ ఏర్పడనందున, అది వివిధ స్థానాలలో వినియోగదార్లకు నూనె సరఫరా చేసేందుకుగాను ప్రైవేటు వ్యాపారులకు, సహకార సంఘాలకు సరకు అప్పగించడం వాంఛనీయం.

సోమవారంనాడు వేరుసెనగనూనె ధర రు. 20లు పెరిగింది. గత వారాంతంలో క్వింటాలు రు 640లు ఉండగా సోమవారం రు. 660లు పరికింది. మంగళవారం రు 670లు అయింది. ఆ ధరలో 19 క్వింటాలుల అమ్మకం (రెండు రోజుల్లో సరఫరాకు) జరిగింది.

బడ్డారదారు రు 5లు తగ్గి, రు 665ల ధరమీద 36 క్వింటాలుల (తక్షణ సరఫరాకు) అమ్మకం జరిగింది. గురు, శుక్రవారాలలో ధరు నామకః రు 665ట అన్నారుగాని వ్యాపారమేమీ జరగలేదు. శనివారం పిధ్యాహ్నం ధర రు. 660లు ఉంది.

వేరుసెనగగింజ ప్రస్తుత ధరలు గానుగ వ్యాపారానికి గిట్టుబాటుగా లేనందువల్ల, చాలా వ్యాపారులు కొనుగోళ్లకు ముందుకు రానందువల్ల ఈ వారం వేరుసెనగ వ్యాపారం మందకొడిగా ఉంది.

ఉత్తరార్కాటు దక్షిణార్కాటు విరుదిరోజువారిగా వేరుసెనగ రాక పెరిగింది. సోమవారం 300 టన్నులు రాగా మంగళవారం 450 500 టన్నులు వచ్చింది. అయితే వారాంతరో ఆ తర్వాత 300—350 టన్నులకు తగ్గిపోయింది. వారంలో పక్కధరలు 80 కె.జి.ల బస్తా రు 225ల నుండి రు 265ల ఎరకు అంది. మూసెట్టి పారిశ్రామికులు విశేషంగా కొనుగోలు చేశారు.

పామోలిన్ ధర క్వింటాలుకు రు 40లు పెరిగింది. గత శనివారం క్వింటాలు రు620 లు (సబ్సిడీ అదనం) ఉన్నధర, సోమవారం రూ. 660లకు పెరిగింది. ఆ ధరమీద 45 డ్రమ్ముల అమ్మకం జరిగింది ఆ తర్వాత వ్యాపారం మందగించి మంగళవారానికి ధర రు 650—655లకు పడిపోయింది. ఆ తర్వాత రు 650కి పడిపోయింది. శుక్రవారం రు 650లకు (సబ్సిడీ అదనం) మీద 200 డ్రమ్ముల నూనె చేతులు మారింది.

మార్కెట్ ధరలు

మద్రాసు, డిసెంబరు 10:

గత వారాంతంలో ధరలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

బియ్యం వెల్లూరు 75 కిలోలు —	
మొదటి రకం	రు. 175—180
రెండవ రకం	రు. 165—170
ఐయిస్కింటాల్	రూ 170—175
పొన్ని	రు. 175—180
చిల్లరధర కిలో	రూ. 2.25—2.60
దప్పుడు బియ్యం:—	
పొన్ని (75 కె.జి.)	175—180
ఐ. ఆర్. 20	145—150
తంజావూరు(75)కిలోలు	రు.130—135
చిల్లరధర కిలో	1.70—2.40
మొక్కజొన్న క్వింటాలు	రూ. 92
సజ్జ క్వింటాలు	రూ. 85
జొన్న క్వింటాలు	రూ. 78
రాగి 90 కె.జి	రూ. 71
శనగలు క్వింటాలు	రూ. 230—235
శనగపప్పు క్వింటాలు	రూ. 260—270
చిల్లర ధర కిలో	రూ. 2.90—3.00
కందులు క్వింటాలు	రూ. 300—320
కందిపప్పు 90కి.	440—510
చిల్లర ధర కిలో	రూ. 5.00—5.20
మినుములు క్వింటాలు [అకోలా]	రు. 300
మినపప్పు 90 కె.జి.	రు. 340—368
చిల్లరధర కిలో.	రు. 4.00—4.30
పెసలు క్వింటాలు	300—360
పెసరపప్పు 90 కిలో	రూ. 350—407
చిల్లరధర కిలో	రూ. 4.50—5.00
మిర్చి క్వింటాలు. [రామ్‌నాడ్]	రు 860—870
పారి	రూ. 750—800
చిల్లరధర కె.జి.	రు. 10.00—11.00
ధనియాలు [గుంటూరు] క్వింటాలు	210—220
చిల్లర ధర కిలో	రు. 2.80—3.00
వెల్లుల్లి క్వింటాలు. [పెద్దవి]	రు. 550
[చిన్నవి]	రూ. 440
చిల్లరధర-కిలో.	రూ. 6.00—7.50
చింతపండు క్వింటాలు.	రూ. 620—630
1977 స్పెషల్	
మొదటిరకం	రు. 600—610
రెండవ రకం	రు. 570—580
వొకరకం	రు. 500—550
1978 [స్పెషల్	రు. 850—860
మొదటిరకం	రు. 780—800
రెండవ రకం	రు. 650—680
వొకరకం	రు. 550—570
చిల్లరధర	రు. 8.50—10.00
బెల్లం క్వింటాలు [స్పెషల్]	రు. 175—180
మొదటిరకం	రు. 165—170
రెండవరకం	రు. 155—160
చిల్లరధర	రు. 1.60—2.30
కొబ్బరి కాయలు క్వింటాల్:—	
	రు. 520—540
చిల్లర ధర	రు 6.00
నువ్వు క్వింటాలు. (సీజన్)	రు. 930
ఈరోడు	రు. 650
చిల్లర ధర కిలో.	రు. 11.50—12.00

మరపడవలవల్ల మామూలు జాలరుల ఇబ్బందులు

న్యూఢిల్లీ, డిసెంబరు 10 : మరపడవలు ట్రాలరులు చేపలుపట్టడానికి ఉపయోగంలోకి తేవడంతో మామూలుగా చేపలు పట్టుకుని జీవించే జాలరుల పరిస్థితి యిబ్బందికరంగా తయారవుతున్నది. మహారాష్ట్ర, గోవా, కర్ణాటక, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, పశ్చిమబెంగాల్ తీరంవెంట 65 లక్షలమంది జాలరులు చేపలుపట్టి జీవయాత్ర సాగిస్తున్నారు.

మరపడవలు—ట్రాలరులు లోతు సముద్రంలో చేపలు పట్టడానికి ఉద్దేశించినా లోతు తక్కువగల తీరం వెంట చేపలు వీటి ద్వారా పట్టడంలో మామూలు జాలరులకు యిబ్బందికరంగా తయారవుతున్నది. లోతు తక్కువ ప్రాంతంలో తీరంవెంట చేపల వేట లాభసాటి—అంతగా శ్రమలేనిది—అయితే మరపడవలు మామూలుగా సాంప్రదాయ పద్ధతిలో జాలరులు పట్టేచోట్ల పట్టరాదన్న శాసనం ఏమీలేదు.

తమ సాధారణ జీవనం లెల్లుకోవడానికి జాలరులు 18 మంది ప్రతినిధులను రాజధానికి పంపారు.

20 కి.మీ తీరాన్ని ట్రాలరుల లాగేడికి గురికాకుండా చూడాలని, ఈ జాలరుల ప్రతినిధివర్గం కోరుతున్నది

లోగడ సముద్రంపై ఆరుమైలు చేపల వేటను లిగేవారమని యిప్పుడు రెండుమైలు కూడా లభించం లేకుండా పోతున్నదని ఒక ప్రతినిధి చెప్పారు.

తాము పట్టుకునే చేపలను ట్రాలరులు మరపడవల ద్వారా పట్టడం మాత్రమే కాక వాటివల్ల తమ వలలు కూడా తెగిపోతున్నాయని జాలరుల బృందాన్ని ఒకరు అన్నారు.

వారు మరపడవల ద్వారా చేపలు పట్టి మేలే వారు 15 లక్షలమంది ఉన్నారని 1972 పెర్కాల సర్వేరం అంచనా. వీరి రెండుమార్లు గాలు పడుతూ ఉన్నాయి. మొత్తం 75వాతం మరకు వారు పోరాడుతూ వుంటారు.

మరపడవల ప్రవేశంతో మామూలు జాలరులు బిబ్బందులు ప్రారంభమైనాయి.

మరపడవలు చాలా వరకు ధనికులవి. వీరుతీరం వెంట కూడా చేపలపడుతున్నారు. ఈ మరపడవలు వేగంగా తిరుగుడంవల్ల చేపగుడ్లు దెబ్బతింటున్నాయంటున్నారు. వీటివల్ల వీటి ధృష్టికి చేపలు లోపలి ప్రాంతానికి చెదిరి పోవడం కూడా జరుగుతోంది.

గత అయిదు సంవత్సరాలలోపు ఏడు కోట్ల రూపాయల విలువగల వలలు ట్రాలరులవల్ల తెగిపోయాయని జాలరుల ప్రతినిధులు చెపుతున్నారు.

నాటు పడవలవారు సముద్రంలోపల ప్రాంతాలకువెళ్లి చేపలు పట్టలేరు. అందువల్ల మామూలు జాలరులకు ట్రాలరుల వారికి మధ్య ఘర్షణ ప్రారంభమైంది.

మానవ హక్కుల పరిరక్షణావశ్యకత : రాష్ట్రపతి ఉద్బోధ

న్యూఢిల్లీ, డిశంబరు 10: మానవ హక్కుల ప్రకటన 30వ వార్షికోత్సవం సందర్భంగా మొన్నశుక్రవారం మానవ హక్కుల దినోత్సవం జరిగింది.

ఈ సభలో రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవ రెడ్డి మాట్లాడుతూ మానవ హక్కులకు గల విలువలను మరచి వట్టి విశ్వాసాన్ని చేదు పురుద్ఘాటించాలి, కుల, మత తర్వాత వంటి సాంఘిక రుగ్మతలపై పోరాటం కొనసాగించాలని ఉద్బోధించారు.

ఆయన ఇంకా ఇలా పేర్కొన్నారు:

మానవ హక్కుల రక్షణకు జరుగుతున్న పోరాటానికి మనం నేడు పునరంకితం కావాలి. స్వేచ్ఛా వాతావరణాన్ని అభివృద్ధి చేయాలి.

మానవ హక్కుల సాధన కోసం ఎన్నో సంస్థలు ఏర్పడ్డాయి. ఎన్నో ప్రణాళికలు రూపొందించబడ్డాయి. ఎన్నో బాధలు తగ్గించబడ్డాయి. 1948లో సార్వత్రిక మానవ హక్కుల ప్రకటన రూపొందింది. స్వేచ్ఛగా కూడుకోవడం, మాట్లాడడం మరియు ప్రతి ఒక్కరికైనా వర్తించే మానవ హక్కులు ప్రజాస్వామ్య ప్రభుత్వానికి మాత్రమే సాధ్యమని నిరూపించడం పరిపాటి. ప్రపంచ యంత్రాన్ని మానవ హక్కుల ఉల్లంఘనను విమర్శించినప్పుడు మనం ప్రపంచంలోని చాలా ప్రాంతాలలో చూడవచ్చు.

రెణిగుంటలో రైలు పెట్టెల వర్క్‌షాప్‌కై విజ్ఞప్తి

తిరుపతి, డిసెంబరు 10: పనిని ప్రతి ఫలంగా ఆహారం కార్యక్రమం క్రింద పుంగనూరు గ్రామంలో నిర్మింపబడిన స్కూలు భవనానికి తిరుపతి రాజధాని శ్రీ ఈశ్వర రెడ్డి మొన్న పాయంత్రం ప్రారంభోత్సవం చేస్తూ, రైల్వే పెట్టెల వర్క్‌షాప్ రేణిగుంట వద్ద నెలకొల్పాలని కోరారు. ఇతర స్థలాల కన్నా రేణిగుంటలో దాని ఏర్పాటు చేయడం వల్ల ఎన్నో ప్రయోజనాలున్నాయని, అంటే గాక తరచు

కృష్ణపై 2వ వంతెన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, డిసెంబరు 10 : కృష్ణానదిపై రెండవ రోడ్డువంతెన నిర్మాణపు ఎనిమిది ఆరవ ప్రణాళికలో చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది.

ఈ సంవత్సర నిర్మాణాన్ని ఆరవ ప్రణాళికలో చేపట్టేందుకు అనుమతి లభించినట్లు, కేంద్ర రవాణాశాఖమంత్రి శ్రీ చాంటాక్ తమకు లేఖ వ్రాసినట్లు, రాష్ట్ర రహదారుల, భవనాల శాఖామంత్రి శ్రీ వాణీకోరావు నేడు ఆంధ్రపత్రికా ప్రతినిధికి తెలియజేశారు.

విజయవాడ నైపు నుండి గుంటూరు నైపుకు ప్రతిరోజూ సుమారు 48 వేల టన్నుల సరకు రవాణా అవుతుందని, ప్రకాశం బ్యారేజీపై ఈ రద్దీని తగ్గించడానికి రెండవ వంతెన నిర్మించాలని, రాష్ట్రప్రభుత్వం తలపెట్టింది.

ఈ రెండవ వంతెన నిర్మాణానికి 8.50 కోట్ల రూపాయలు ఖర్చుకాగలదని అంచనా వేశారు.

ఢిల్లీలో యిటీవల జరిగిన శాఖాధికారుల రవాణాశాఖామంత్రుల సమావేశంలో కృష్ణా నదిపై రెండవ రోడ్డు వంతెన నిర్మాణాన్ని ఆరవ ప్రణాళికలో చేపట్టవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రప్రభుత్వానికి సిఫారసు చేసింది.

పశ్చిమగోదావరి జిల్లా లక్ష్యం ప్రాంతంలో 2500 సుందరి దాని పక్క ప్రాంతి లభిస్తుందని ఆయన అన్నారు.

దాళ్వాకు నీరు : రైతు నాయకుని వినతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, డిసెంబరు 10: నాగార్జునసాగర్ కుడి కాలువ ఆయకట్టులో సుమారు 20 వేల ఎకరాలు దాళ్వా పని పండినా, 50—60 వేల ఎకరాలు అరుతడి పంటలు మాత్రమే నీరు వస్తాయి వేస్తామని, కొన్ని కాలువలు ఫిడ్రవరి ఆరుకు మూసివేస్తామని, మిగతా వాటిని మార్చి ఆరుకల్లా మూసి వేస్తామని అధికారులు ప్రకటిస్తూ వుండటం వల్ల గుంటూరు జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ పుతంశెట్టి వెంకటపతి విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన క్రింది విజ్ఞప్తి చేశారు.

సాగరు కుడి కాల్వ ఆయకట్టు ప్రాంతంలో వాతావరణ పరిస్థితులు, రోజుల్లు మారుతూ ఇప్పటి సంవత్సరాలలో పొడవాటి కాలం ఎండలు దాదాపు రెట్టింపు దిగుబడి మన్నుతున్నది. ప్రస్తుతి నీటివాడకం మీద పాలుగట్టిన దెబ్బతిన్న రైతాంగం దాళ్వా పనికంట ద్వారానైనా కొంత బైటపడగలమేమోనన్న ఆశలో ఎదురుచూస్తున్నారు.

సాగర్ కుడి కాలువ ఆయకట్టు ప్రాంతం నుండటికి రెండవ కారు పని ఏంటు నీరు సరఫరా చేసి, సకాలంలో రైతాంగాన్ని ఆదుకోవాలి.

HEADACHE, BODY-ACHE
COLD, TOOTHACHE
తలనొప్పి, ఒళ్ళునొప్పులు
జలుబు, పంటినొప్పులకు
PANJON ®
పెన్‌జోన్ ®
తీసుకోండి...సత్వరనివారణ పొందండి
అన్నిమందులషాపులలోదొరకును.
పెద్దలకు మోతాదు: 2 రెండు మాత్రలు
తయారుచేసి పంపిణీ చేయు:
శ్రీసత్యసాయి ఎంటర్‌ప్రైజెస్ కొటుంబరావు వీధి విజయవాడ-1.

నేడే ప్రారంభం!
సిటిజన్స్ చిట్ ఫండ్స్
CITIZENS CHIT FUNDS
8-24-54, మెయిన్‌రోడ్, [వెజిటబుల్‌మార్కెట్‌వద్ద]
రాజమండ్రి - 533101-(A.P)
ప్రారంభ సమయం: ఉ॥ గం॥ 9-45 ని॥లకు.
ప్రారంభకులు : గౌ॥ శ్రీ ఎం. ఎస్. వి ప్రసాదరావు,
[ఆం.ప్ర. మార్కెటింగ్ & వేర్‌హౌసింగ్ శాఖామాత్యులు]
అధ్యక్షులు : శ్రీమతి టి. సత్యవతి, ఎం.ఎల్.ఎ.
(ఆం. ప్ర. ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ పార్లమెంటరీ కార్యదర్శి)
కార్యక్రమ ప్రారంభకులు : శ్రీ నీలం భాస్కర్, ఎం.ఎల్.ఎ.
(ఆం. ప్ర. ప్రభుత్వ పంచాయతీరాజ్య శాఖ పార్లమెంటరీ కార్యదర్శి)
నేడు మా బ్రాంచిని రాజమండ్రిలో ప్రారంభించుచున్నామని తెలియజేయుటకు సంతసించుచున్నాము. ఇట్లు,
ఎ. వి. రమణరావు, మేనేజింగ్ పార్ట్నర్.

అమ్మకం విరివిగా జరుగుతూంది - నేడేదయచేయండి!
క్రిస్టమస్, నూతన సంవత్సరం మరియు సంక్రాంతి పండుగలకు
గొప్ప తగ్గింపు ధరల అమ్మకం
ఆకర్షణీయమైన డిజైన్లలో, ముచ్చటగొలిపే రంగులలో
చీరెలు, షర్టింగులు, సూటింగులు మరియు డ్రెస్ మెటీరియల్స్
40% వరకు తగ్గించి అమ్మబడును
టెక్స్‌టైల్ క్లియరెన్స్ సేల్
ఇండియన్ రెడ్‌క్రాస్ బిల్డింగ్,
కాస్మాపాలిటన్ క్లబ్ ఎదురుగా, రాజమండ్రి.



శ్రీ సి. వి. రాఘవాచార్యులు
రు. 360/- మాత్రమే పెట్టుబడి పెట్టి
25000/-
గెలుచుకొన్నారు.
శ్రీ సి. వి. రాఘవాచార్యులు
రు. 25,000 — బహుమతి గెలుచుకొన్నారు.
శ్రీ సి. వి. రాఘవాచార్యులు
టీచర్, ఏ. పి. రెసిడెన్షల్ జూనియర్ కాలేజీ, నాగార్జునసాగర్, విజయపురి.
మా కృష్ణగ్రూపులో నం.20215 నెంబరుగా రు.360 మాత్రమే పెట్టుబడిపెట్టి చిత్తూరులో 1978 మేలో జరిగిన డ్రాలో గెలుపొందారు.
శ్రీ సి. వి. రాఘవాచార్యులు గుజరాత్ సేవింగ్స్‌లో లక్షలు గెలుచుకొన్న అదేమంది విజేతలలో ఒకరు.
మీరు మా 'శ్రీదేవి గ్రూపు లో రు. 24 పెట్టుబడి పెట్టి పెక్కు లక్షలు సంపాదించి, మీరు దాచుకున్న సొమ్మును తిరిగి పొందగలరు. మీరు ఏ బహుమతి గెలుచుకొనకపోతే మీరు దాచుకున్న సొమ్ముతోపాటు స్కీము కాలం 50 నెలలు పూర్తికాగానే స్పెషల్ బోనస్‌గా రూ. 250 పొందగలరు.
మీ పేరులో గాని, స్నేహితుల పేరులోగాని లేదా మీ కుటుంబంలో ఎవరిపేరులో నైనా గాని మొదటి నెల రు. 24 తరువాతి 22 నెలలు రు 20 వంతున, పెట్టుబడి పెట్టండి.
మీ సొమ్ముకు పూర్తిగా బ్యాంకు గ్యారంటీ కలదు.
మరిత వివరాలకు, దరఖాస్తు ఫారాలకు మీకు దగ్గరలోని మా బ్రాంచిని, లేదా ఏజంట్లను సంప్రదించండి.
లేదా
For more details contact or write to
GUJARAT SAVINGS
Regional offices
Bank 5-1-751, Street, Kothi, Opp Taj Hotel, HYDERABAD-1 Tel: 57406
Gandhi Nagar Kotwari Building Besant Road, VIJAYAWADA-1 Tel. 72152.
Dr S.N. Sahu Building Rani Hat, CUTTACK 7
46 22 5 Dondaparti, Station Road, VISHAKHAPATNAM 530 016.
1-6 51, Market Road Near Clock Tower, Jagtiyal P.O. KARIMNAGAR
Dr Subhashar s clinic, Gandhi Chowk NIZAMABAD
1 6 5, Shastri Road, KARIMNAGAR, Rashtrapati Road, NALGONDA
3 8 27, Shah Bazar, MEHABOOBNAGAR
D No 23/11-40, Nerala Bldg Eluru-Bazar GUNTUR 3
10/177, Nehru Road KURNOOL
8 24-151, K V P Bldg., Main Road RAJAHMUNDRY.
Bose Road Opp Ramakrishna Theatre TENALI
Subhash Road, KAMAREDDY
71, Chandralok Building, 111 Sarojini Devi Road, Opp Coromandal, SECUNDERABAD-500 003
P.V.N. Mansion, Sashapiron Street, CHITTOOR
Near Ashok Talkies P.O. NIRMAL.
Opp Cochin Cafe Trunk Road ONGOLE
21 186, Sowcar Fakir Saheb Street CUDDAPAH
P R Rao Bldg Main Road KAKINADA
Raja Building, 3rd floor Opp Municipal Bus Stand SRIKAKULAM
7 142, Prakash Road ANANTAPUR
15, J V Muncipal Buildings, Trunk Road, NELLORE
8 3 51, Sunder Talkies Road KHAMMAM
Atreya Vilas, Main Road MACHILIPATNAM 521 001
Ganesh Bhavan Hanamkonda Chawrasta, WARANGAL-506 001.
College Road, KAGIRI
Door No 6/6 A Gandhi Road, PRODDATUR-516 360
Muncipal Building Up Stairs Room No 3, ADONI
Urban Bank Road Near Batam BERHAMPUR ORISSA
Dr S.N. Sahu Building, Rani Hat CUTTACK-7
BRANCHES ALL OVER INDIA
H O. 518, Kalbadevi Road, BOMBAY 400 002 Tel: 310605—310533
"శ్రీదేవిగ్రూపు" మొదటి డ్రా హైదరాబాదువద్ద 31-12-78న జరుపబడును డ్రా సమయం మరియు స్థలం త్వరలో ప్రకటించబడును.

ఆడవాళ్ళ మనసు నచ్చిన చిత్రం!
మగవాళ్ళ మెచ్చిన చిత్రం!
అందరికీ నచ్చిన
శిక్షా రాజి
తమ్మారెడ్డి
దర్శకత్వం జి.వి.యస్.రాజు
నిర్మాత డి.యస్.ప్రకాశరావు
DIMPLE

వాళ్ళ మర్కట్లు మనగురించి ఏమంటున్నారు
మనవారిపాండవులు టిక్కెట్లు నాలుగు ఇచ్చి మిమ్మల్ని ఫామిలీతో చూడమన్నారు!
ప్రెసిడెంట్ పోతయ్య

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.